# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 18.12.2024 | 24 క్యారెట్లు 80,117.00 | కిలో వెండి 99,989.00 | 32 °C | సంపుటి:3 సంచిక:56

www.vishalabharati.com


ఏ క్షణంలోనైనా

# కేటీఆర్ అరెస్ట్..?

ఫార్ములా రేస్‌పై విచారణ జరపండి..

- ఏసీబీకి లేఖ రాసిన సీఎస్ శాంతి కుమారి
- విచారణకు సిద్ధమైన అధికారులు
- నేడు కేసు నమోదు చేసే అవకాశం
- అనంతరం నోటీసులు ఇచ్చి విచారణ
- నిధుల బదిలీపైనే ప్రధానంగా ఫోకస్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ చుట్టూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచ్చు బిగిస్తోంది. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై విచారణ జరిపేందుకు గవర్నర్ ఇదివరకే అనుమతి ఇచ్చారు. గవర్నర్ అనుమతి పత్రాన్ని సీఎస్ శాంతికుమారికి

..మిగతా 3 లో



## ఈ కార్ రేసింగ్ పై చర్చకు సిద్ధమే

- దమ్ముంటే శాసనసభలో చర్చ పెట్టు
- ముఖ్యమంత్రి దారుణంగా తయారైండు
- రేవంత్ పేరు మర్చిపోయినందుకు అల్లు అర్జున్ ను అరెస్ట్ చేస్తారా?
- ఇది కచ్చితంగా కక్ష సాధింపే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 4న సంధ్య థియేటర్‌లో పుష్ప 2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన

..మిగతా 2 లో

# అప్పులపై యుద్ధం

- వాదప్రతివాదాలతో దద్దరిల్లిన శాసనసభ



- భట్టి విక్రమార్క, హరీశ్‌రావుల సవాళ్లు, ప్రతిసవాళ్లు
- ఏడాదిలోనే ప్రభుత్వం రూ.1.27 లక్షల కోట్ల అప్పు చేసింది
- సర్కారుపై ధ్వజమెత్తిన హరీశ్ రావు
- ఆయన వాదనలను తోసిపుచ్చిన భట్టి
- రూ.52 వేల కోట్ల రుణమే తీసుకున్నామని వెల్లడి
- ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటలేదని స్పష్టీకరణ

**రాష్ట్ర అప్పులు, పెండింగు బిల్లులపై శాసనసభలో మంగళవారం ఆర్థికశాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, భారాస సభ్యుడు హరీశ్‌రావుల మధ్య వాడీవేడీ చర్చ నడిచింది. సవాళ్లు, ప్రతి సవాళ్లతో శాసనసభ దద్దరిల్లింది. రాష్ట్రంలో ఎఫ్ఆర్‌బీఎం, దాని కిందికి రాని రుణాల స్థితిపై భారాస సభ్యులు అడిగిన ప్రశ్నపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాదప్రతివాదాలు చోటుచేసుకున్నాయి. అప్పులతో పాటు బీఏసీ సమావేశానికి సంబంధించిన అంశాలు, సభాహక్కుల ఉల్లంఘన తీర్మానం, ఉచిత విద్యుత్ తదితర అంశాలపై మాటల యుద్ధం నడిచింది.**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

హరీశ్‌రావు, ఇతర సభ్యుల ప్రశ్నలను సభాపతి చదువుతున్న సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సభలో లేరు. దీనిపై మాజీ మంత్రి హరీశ్‌రావు లేచి నిరసన తెలిపారు. 'గత 21 ఏళ్లుగా నేను సభలో ఉన్నాను. మంత్రిగా పనిచేశాను. ప్రతిపక్షంలో ఉన్నాను. స్పీకర్ ప్రశ్న చదివినప్పుడు మంత్రి సీట్లో లేకపోయిన సందర్భం ఇదొక్కటే.సభలో ప్రశ్నోత్తరాలు ఉన్నప్పుడు భట్టివిక్రమార్క

..మిగతా 2 లో



# పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం

- గాంధీ, ఉస్మానియా ధీటుగా టిమ్స్ హాస్పిటల్
- అడ్వాన్స్డ్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు
- పేషెంట్ల అటెండెంట్ల కోసం అధునాతన సౌకర్యాలతో ధర్మశాల
- జూన్ 2న సీఎం చేతులగా మీదుగా ప్రారంభం
- మేం స్కీములు చేస్తూ ప్రజలకు దగ్గరవుతున్నాం
- బీఆర్ఎస్ స్కాంలు చేస్తూ ప్రజల్లో అభాసుపాలవుతోంది
- పనులు సందర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

2 లో

# బన్నీ బెయిల్ రద్దు..?

- ఐకాన్ స్టార్‌కు పోలీసుల షాక్
- సుప్రీం కోర్టులో పిటిషన్ వేసే అవకాశం
- సంధ్య థియేటర్ విజిట్‌కు తమ అనుమతి లేదు
- షాకింగ్ రిపోర్టు తయారు చేసిన పోలీసులు
- అల్లు అభిమానుల్లో టెన్షన్ టెన్షన్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అల్లు అర్జున్ బెయిల్ రద్దు కానుందా..? పోలీసులు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు షాకివ్వబోతున్నారా? అంటే అవుననే సమాచారమే అందుతోంది. ఇటీవల సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. అరెస్ట్ అనంతరం నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌తో అల్లు అర్జున్ విడుదలయ్యారు. అయితే ఈ బెయిల్ పై పోలీసులు షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. సంధ్య థియేటర్

..మిగతా 3 లో



## నీట్-2025 లో భారీ మార్పులు

- ఇకపై ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌కే ఎన్టీఏ పరిమితం
- ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకు చెల్లుచీటి
- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

3 లో

# సచివాలయం పక్కనే అసెంబ్లీ కట్టాలి


- ప్రస్తుతం ఉన్న భవనం చాలా ఓల్డ్
- రాష్ట్రానికి కొత్త అసెంబ్లీ భవనం అవసరం
- సచివాలయం, శాసనసభ పక్కపక్కన ఉంటే పరిపాలనకు సులభం
- ఎన్టీఆర్ ఘాట్‌లో నిర్మిస్తే బెటర్
- అవసరమైతే ఎఫ్టీఎల్ పరిధిని కుదించొచ్చు
- నేను కూడా మంత్రి పదవి ఆశిస్తున్నా
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రి పదవి ఆశిస్తున్నవారిలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒకరు. అయన సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే మంత్రివర్గంలో ఉన్నారు. దాంతో రాజగోపాల్ రెడ్డికి ఆ అవకాశం లేకుండా పోయింది. అయినా తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని పట్టు బడుతున్నారు. ఈ క్రమంలో

..మిగతా 3 లో



## లోన్‌యాప్ వేధింపులకు యువకుడు బలి

- పురుగుల మందు తాగి ఆత్మహత్య
- మృతుడు మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఉద్యోగి

2 లో



# బీజేపీకి ఝలక్

- 20 మంది ఎంపీలు డుమ్మా
- జమిలి బిల్లుపై ఓటింగ్‌కు గైర్హాజరు
- విప్‌జారీ చేసిన పట్టించుకోని నేతలు
- నోటీసులు జారీ చేయనున్న బీజేపీ
- జేపీసీకి జమిలి ఎన్నికల సవరణ బిల్లు
- అనుకూలంగా 269 ఓట్లు
- వ్యతిరేకంగా 198 ఓట్లు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:


కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న జమిలి ఎన్నికల బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టిన వేళ కొందరు ఎంపీలు సభకు రాకపోవటాన్ని బీజేపీ తీవ్రంగా పరిగణిస్తోంది. వారికి నోటీసులు

..మిగతా 2 లో

# ఫిజిక్స్ టీచర్ టార్చర్...

## 7వ తరగతి విద్యార్థి సూసైడ్

- నారాయణ రెసిడెన్షియల్ స్కూల్లో దారుణం
- హాస్టల్ గదిలో ఉరేసుకొన్న లోహిత్‌కృష్ణ రెడ్డి
- పాఠశాల యాజమాన్యమే కారణం
- ఫిజిక్స్ ఉపాధ్యాయుడి వేధింపులు
- క్లాస్ రూమ్‌లో లీడర్‌ను పెట్టి కొట్టించేవాడు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థి పేరెంట్స్
- స్కూలు యాజమాన్యం కేసు పెట్టాలని డిమాండ్



విశాలభారతి, పెద్ద అంబర్‌పేట్/ స్టేట్ బ్యూరో:

హైదరాబాద్‌లోని హయత్‌నగర్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. స్థానికంగా ఉన్న నారాయణ

..మిగతా 3 లో



## మరో రెండ్రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు

- సాధారణం కంటే 4 డిగ్రీలు తక్కువగా నమోదు
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

2 లో

## 3 బిల్లులకు శాసనసభ ఆమోదం

- లగచర్లపై చర్చకు విపక్షాల పట్టు
- వాయిదా తీర్మానాల కోసం బీజేపీ, బీఆర్ఎస్ డిమాండ్

2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
18.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## 3 బిల్లులకు శాసనసభ ఆమోదం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ శాసనసభ సమావేశాలు మంగళవారం విపక్షాల నిరసనల మధ్య కొనసాగాయి. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. వాయిదా తీర్మానాల కోసం బీఆర్ఎస్, బీజేపీ డిమాండ్ చేశాయి. సభ్యుల నిరసనల మధ్యే శాసనసభ మూడు కీలక బిల్లులను ఆమోదించింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులకు ఆమోదం లభించింది. ఎలాంటి చర్చ లేకుండానే ఈ మూడు బిల్లులకు సభ ఆమోదం తెలపడం గమనార్హం. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ అనంతరం సభ బుధవారానికి వాయిదా పడింది.

# అప్పులపై యుద్ధం

తరువాయి భాగం

లేకపోవడం దురదృష్టకరం'' అని పేర్కొన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేసీఆర్ ఎక్కడని ప్రశ్నించారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేయవద్దని, భట్టి వస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఇంతలో భట్టివిక్రమార్క రావడంతో ప్రశ్నోత్తరాలు మొదలయ్యాయి. భట్టి మాట్లాడుతూ.. ''గత ఏడాది డిసెంబరు నుంచి ఈ ఏడాది నవంబరు వరకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,277.71 కోట్లు కాగా.. డ్రా చేసినవి రూ.51,891.44 కోట్లు. 2023 డిసెంబరు నుంచి 2024 నవంబరు 30 వరకు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బీఎం రుణాలు రూ.52,118 కోట్లు. ఇదే సమయంలో కార్పొరేషన్లు, ఎస్‌పీవీలు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బీఎంయేతర రుణాలు రూ.61,991.14 కోట్లు'' అని వివరించారు.

**ఏడాదిలోనే రూ.1.27 లక్షల కోట్ల అప్పు: హరీశ్‌రావు**

సభ్యులు అడిగిన ప్రశ్నకు భట్టి సమాధానం ఇచ్చిన అనంతరం హరీశ్‌రావు మాట్లాడారు. ''రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం కింద తీసుకున్న అప్పులు రూ.51,277 కోట్లు. ఈరోజు ఉదయం ఆర్బీఐ నివేదిక తీసుకున్నాను. ఈరోజు వరకు కలిపితే ఇంకో రూ.4 వేల కోట్లు పెరిగింది. అంటే ఎఫ్ఆర్‌బీఎం కింద రూ.55,277 కోట్లు తీసుకున్నట్లు నివేదికలో ఉంది. కార్పొరేషన్ గ్యారంటీల కింద రూ.61,991 కోట్లు తీసుకున్నారు. మరో రూ.10,099 కోట్లు గ్యారంటీలు లేకుండా తీసుకున్నారు. మొత్తంగా ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.1,27,367 కోట్లు. ఇలాగే కొనసాగితే ఐదేళ్లలో రూ.6,36,835 కోట్లవుతుంది. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4,17,496 కోట్లు మాత్రమే. భారాస పాలనపై కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో విడుదల చేసిన శ్వేతపత్రంలో రూ.6,71,757 కోట్లు తీసుకున్నారని పేర్కొన్నారు. బహిరంగ సభల్లో ముఖ్యమంత్రి, మంత్రులు రూ.7 లక్షల కోట్లని అంటున్నారు. ఈరోజు మీరు రూ.7,11,911 కోట్ల అప్పు చేశారని అన్నారు. గోరంతను కొండంత చేసి గోబెల్స్ ప్రచారం చేస్తూ అవాస్తవాలు చెప్పారు. నేను సభలో సవాల్ చేస్తున్నా. దీనిపై సమగ్రంగా చర్చించాలి. మా హయాంలో తెచ్చిన అప్పులతో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించాం. భారాస ప్రభుత్వం ఆస్తులను సృష్టించింది. కానీ, కాంగ్రెస్ ఏడాదిలోనే రూ.1.27 లక్షల కోట్ల అప్పు తెచ్చింది. ఇవి ఆర్బీఐ ప్రకటించిన లెక్కలు. ఇంత అప్పు తెచ్చి ఏం చేశారో చెప్పలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఆరు గ్యారంటీలు సహా ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. అప్పులు చేసి.. కమీషన్లు పంచుకున్నారు. పైగా గత ప్రభుత్వం చేసిన అప్పులంటూ దుష్ప్రచారం చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర అప్పులపై గత శాసనసభ సమావేశాల్లో తప్పుడు లెక్కలు ఇచ్చి అసెంబ్లీని తప్పుదోవ పట్టించారని మేం సభాహక్కుల తీర్మానం ఇచ్చాం. దీనిపై చర్చకు అనుమతించాలి'' అని హరీశ్‌రావు అన్నారు.

**ఏడాదిలో మేం చేసిన అప్పు రూ.52 వేల కోట్లే: భట్టి**

హరీశ్‌రావు మాట్లాడిన తర్వాత దానిపై భట్టివిక్రమార్క స్పందించారు. ''మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.లక్ష కోట్లు అప్పు చేసిందని విపక్షాలు చేసే ప్రచారంలో వాస్తవం లేదు. మేం చేసిన అప్పులు రూ.52 వేల కోట్లు మాత్రమే. భారాస హయాంలోని అప్పులకు వడ్డీ, అసలు కలిపి 11 నెలల్లో రూ.66,000 కోట్లు చెల్లించాం. భారాస సర్కారు రూ.40 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెడితే మేం ఇప్పటికే రూ.14 వేల కోట్లు చెల్లించాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధిని దాటి ఎప్పుడూ అప్పు చేయలేదు. వీలైతే తగ్గించుకుంటూ పోవాలని జాగ్రత్త తీసుకుంటున్నాం. పదేళ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని ఒక సంవత్సరంలో చక్కబెట్టలేం. అందుకే కొంత అప్పు చేస్తున్నాం. భారాస పాలనలో పౌరసరఫరాల శాఖలో రూ.18 వేల కోట్ల బకాయిలు మిగిల్చారు. రైతులకు ఉచిత విద్యుత్తు కాంగ్రెస్ పేటెంట్. 2004లో మా ప్రభుత్వం ప్రారంభించింది. డిస్కంలకు ఎప్పటికప్పుడు బకాయిలు చెల్లించేది. కానీ, గత భారాస ప్రభుత్వం రూ.18 వేల కోట్ల బకాయిలు పెట్టింది. మళ్లీ మేం వచ్చాక ఎప్పటికప్పుడు బకాయిలు చెల్లిస్తున్నాం. ఇప్పటికే రూ.11 వేల కోట్లు చెల్లించాం. కాంట్రాక్టర్లకు గత పాలకులు ప్రతిఏటా పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించేవారు. కానీ వసతిగృహాల్లో ఉండే పేద విద్యార్థుల మెస్‌ఛార్జీలు మాత్రం ఒక్క రూపాయీ పెంచలేదు. సరఫరాదారులు నాసిరకం సరకులు అందించడం.. ఫలితంగా నాణ్యతలేని భోజనం ఇవ్వడంతో పిల్లలు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ దుస్థితిని గమనించి మెస్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్స్ ఛార్జీలను 200 శాతానికి పైగా పెంచాం. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామంటే.. నాపై భారాస సభ్యులు సభాహక్కుల తీర్మానానికి నోటీసు ఇచ్చారు. పేదలకు భృతి ఇవ్వడం తప్పా? వారికి ఇవ్వొద్దని భారాస నేతలు కోరుకుంటున్నారా? భారాస ప్రభుత్వ హయాంలో శాసనసభలో ఆ పార్టీ నేతలే రూల్స్ బుక్ తయారు చేసుకున్నారు. సోమవారం నిర్వహించిన బీఏసీ సమావేశంలో కాగితాలు పారేసిపోయారు? ఇదేం సంప్రదాయం?'' అని భట్టి ప్రశ్నించారు.

# ఈ కార్ రేసింగ్ పై చర్చకు సిద్ధమే

తరువాయి భాగం

తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా.. ఈ కేసులో ఆయన్ను పోలీసులు అరెస్టు చేశారు. నాంపల్లి న్యాయస్థానం అల్లు అర్జున్‌కు 14 రోజుల రిమాండ్ విధించగా.. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఇక అల్లు అర్జున్ అరెస్ట్ ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరితంగా అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయించారని కొందరు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు.

మూవీ సక్సెస్ మీట్‌లో పాల్గొన్న అల్లు అర్జున్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పే సమయంలో రేవంత్ పేరు మర్చిపోయారని.. దీంతో సీఎం ఇగో హర్ట్ అయి ఆయన్ను అరెస్ట్ చేయించారనే ప్రచారం జరిగింది. తాజాగా.. అల్లు అర్జున్ అరెస్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం స్పందించారు. లగచర్ల రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. పేరు మర్చిపోయినందుకే అల్లు అర్జున్‌ను రేవంత్ అరెస్ట్ చేయించారని ఆరోపించారు. గింత అన్యాయం ఉటుందా అని రేవంత్ సర్కార్‌ను ప్రశ్నించారు. 'సినిమా యాక్టర్



అల్లు అర్జున్.. ఓ ఈవెంట్ లో ఈయన పేరు మర్చిపోయిండు. తెలంగాణ సీఎం అని చెప్పి.. కాసేపు అటూ ఇటూ చూసిండు. మనోనికి ఆయింత ఎక్కడ్నో తగిలింది. గింత అన్యాయామా..? నీ పేరు మర్చిపోతే జైల్లో పెడ్తవా..? గట్ల తయారైండు.' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**దమ్ముంటే ఆ పని చేయ్.. నేను సిద్ధం..**

ఇక ఈకారు రేస్ వ్యవహారంలో కేటీఆర్‌ను అరెస్టు చేస్తారంటూ ప్రచారం జరుగుతోంది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు మంత్రులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపైనా కేటీఆర్ స్పందించారు. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై చర్చకు రెడీ ఉన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. ఈ - కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమేనని స్పష్టం చేశారు.

# పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం



- గాంధీ, ఉస్మానియా ధీటుగా టిమ్స్ హాస్పిటల్
- అడ్వాన్స్డ్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు
- పేషెంట్ల అటెండెంట్ల కోసం అధునాతన సౌకర్యాలతో ధర్మశాల
- జూన్ 2న సీఎం చేతులగా మీదుగా ప్రారంభం
- మేం స్కీములు చేస్తూ ప్రజలకు దగ్గరవుతున్నాం
- బీఆర్ఎస్ స్కాంలు చేస్తూ ప్రజల్లో అభాసుపాలవుతోంది
- పనులు సందర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్, (ఎర్రగడ్డ)లోని 53 ఎకరాల ప్రాంగణంలో 11.43 ఎకరాలలో ప్రముఖ నిర్మాణ సంస్థ మేఘా (మెయిల్) నిర్మిస్తున్న ప్రభుత్వ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను మంగళవారం రాష్ట్ర రోడ్లు భవనాలు & సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. మంత్రి తో పాటు స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజు హాజయ్యారు. పరిశీలించిన అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సనత్ నగర్ (ఎర్రగడ్డ) టిమ్స్ హాస్పిటల్ ను ప్రారంభించేందుకు శరవేగంగా పనులు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలు రూపాయి లేకున్నా కార్పొరేట్ ను మించిన వైద్యం అందుకునేలా టిమ్స్ ఆస్పత్రిని మలుస్తామని చెప్పారు.

మేం స్కీంలను అమలు చేస్తూ ప్రజలకు చేరువవుతుంటే - బీఆర్ఎస్ పార్టీ స్కాంలు చేస్తూ ప్రజల్లో అబాసుపాలవుతుందని ఆయన ఎద్దేవా చేశారు. విదేశాల్లో నాణ్యమైన ఉచిత విద్యా, వైద్యం అందించినట్టే తెలంగాణలోనూ అమలు చేసేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సనత్ నగర్ (ఎర్రగడ్డ) టిమ్స్ హాస్పిటల్ నిర్మాణంలో ఆర్ & బీ, వైద్యశాఖ సమన్వయం చేసుకునేలా నోడల్ ఆఫీసర్ ను నియమిస్తామని, వచ్చే రెండు మూడు రోజుల్లో రెండు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యచరణపై రూట్ మ్యాప్ ను రూపొందిస్తామని వివరించారు. ఈ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణం, మనం సొంతిళ్లు నిర్మించుకునే విధంగా కార్పొరేట్ స్థాయిలో నిర్మించాలని దేశవ్యాప్తంగా ఎన్నో కట్టడాలను కడుతున్న మేఘా సంస్థ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణాన్ని ఒక దైవకార్యంల భావించాలని మేఘా ఇంజనీరింగ్ సంస్థ సిబ్బందికి మంత్రి సూచించారు.

ఇక ఎలక్ట్రిసిటీ సిస్టమ్, ఆక్సిజన్ పైపింగ్ సిస్టమ్, వాటర్ అండ్ డ్రైనేజీ సిస్టమ్స్ ఎక్కడా లోపాలు లేకుండా నిర్మించాలని, ఒక్కసారి పేషెంట్లు జాయిన్ అయ్యాక లీకేజీలు వస్తే నిర్మించిన సంస్థ రెప్యుటేషన్ దెబ్బతింటుందని కాంట్రాక్టర్ లు డబ్బులు కోసం కాకుండా, పేరు కోసం నిర్మాణ పనులు చేయాలని మేఘా నిర్మాణ సంస్థను మంత్రి హెచ్చరించారు. హాస్పిటల్ లో పేషెంట్ల ప్రాణాలను నిలబెట్టే ప్రధానమైన ఎమర్జెన్సీ పికప్, డ్రాప్ పాయింట్స్ మరింత విశాలంగా ఉండేలా నిర్మించాలని అధికారులకు మంత్రి సూచించారు. ఎమర్జెన్సీ వార్డులో పెషెంట్లు వెయిటింగ్ లేకుండా ఉండేలా అడ్వాన్స్డ్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపిన మంత్రి.. గోల్డెన్ అవర్ లో పేషెంట్ కు తగిన చికిత్స అందితే ప్రాణాలు రక్షించినట్టే తెలిపారు.

రెండు మూడు రోజుల్లో మెడికల్ ఎక్విప్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటు, వైద్య పరికరాల కూర్పుపై వైద్యశాఖ అధికారులతో ఆర్ అండ్ బీ ఇంజనీర్ల సమావేశమవుతారని మంత్రి తెలిపారు.. బ్లాక్ఏ ఇప్పటికే స్లాబ్ వర్క్ పూర్తయ్యిందని టైలింగ్, సీలింగ్, ప్లాస్టరింగ్ వర్కులు నడుస్తున్నాయని.. బ్లాక్ - బీ 5వ అంతస్తూ స్లాబ్ పడితే పూర్తవుతుంది. బ్లాక్ - సీ పనులు చివరి దశలో ఉన్నట్టు తెలిపారు. హాస్పిటల్ వచ్చే రోగుల్లో మానసిక ఆనందాన్ని కలిగించేందుకు పచ్చని గ్రాస్ గార్డెన్ తో పాటు రంగు రంగుల పూల మొక్కలు నాటాలని సూచించారు. పేషెంట్ల అటెండెంట్లు ఉండేందుకు అధునాతన సౌకర్యాలతో ధర్మశాల నిర్మించడంతో పాటు.. అక్షయ పాత్ర సంస్థతో ఒప్పందం చేసుకున్నామని, వారికి ఐదు రూపాయలకే నాణ్యమైన భోజన వసతి కల్పిస్తామని చెప్పారు. అధునాతన హాస్టల్ బిల్డింగ్ నిర్మాణంలో ఉందని, ఫార్మసీ రూం, ఓపీడీ రిజిస్ట్రేషన్ రూంలను కంప్యూటరించి పేషెంట్లకు వేగంగా అపాయింట్మెంట్ దొరికేలా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రేడియోలజీ, ఎమర్జెన్సీ వార్డులు, ఎమ్ఆర్ఐ, సిటీ స్కాన్ రూంలను పేషెంట్లకు అనువుగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.

ఇదే కాకుండా, అల్వాల్ టిమ్స్ కు స్థల ఇబ్బందులు ఉంటే ఎన్ఓసీ ఇప్పించానని, ఎల్.బీ నగర్ టిమ్స్ నిర్మాణాన్ని వేగవంతం చేస్తామని వివరించారు. ఇక వచ్చే రెండు, మూడు నెలల్లో గోషామహల్ స్టేడియంలో ఉస్మానియ నయా దవాఖాన నిర్మాణం చేపడుతున్నామని, నిమ్స్ దవాఖాన ను వీలైనంత త్వరగా అందుబాటులోకి తెచ్చేలా పనులను స్పీడప్ చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, సనత్ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కోటా నీలిమ, సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ విభాగం సీఈ లింగారెడ్డి, ఎస్ఈ విశ్వ కుమార్, ప్రాజెక్టు ఇన్చార్జి స్వామి నాయుడు, నూకరాజు, కె.గోవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, విజయ్ విశ్వ కుమార్, దుర్గాప్రసాద్, సంతోషిణి, ఎలక్ట్రికల్ సి జిఎం కృష్ణారెడ్డి, ఈఈలు, మేఘా ఇంజనీరింగ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.





# బీజేపీకి ఝలక్

తరువాయి భాగం

ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. 20 మందికి పైగా ఎంపీలు లోక్‌సభకు గైర్హాజరైనట్లు సమాచారం. జమిలి ఎన్నికల బిల్లులను ప్రవేశపెట్టే సమయంలో పార్టీ ఎంపీలంతా సభలో ఉండాలని బీజేపీ విప్ జారీ చేసింది. ఆ రెండు బిల్లులు ఆమోదం పొందటానికి బీజేపీ ఎంపీల గైర్హాజరు అడ్డంకి కాకపోయినా ప్రభుత్వానికి తగినంత మద్దతు లేదని విమర్శించటానికి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చినట్లు అయిందని కమలనాథులు ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. ఏకకాల ఎన్నికల కోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అయితే దీన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అనంతరం ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అయితే బిల్లుపై ఓటింగ్‌కు స్పీకర్ ఓం బిర్లా అంగీకరించారు. హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ నిర్వహించారు. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటు వేశారు. ఓటింగ్ నిర్వహించిన సమయంలో పలువురు బీజేపీ ఎంపీలు గైర్హాజరు అయ్యారు. అందువల్ల బిల్లుపై బీజేపీకి అనుకున్నదాని కంటే తక్కువ మద్దతు వచ్చినట్లు అయింది. ఇది విపక్షాలకు ఒక అస్త్రంగా మారింది. ప్రతిపక్షాలు కోరిన విధంగా జమిలి ఎన్నికల బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంగళవారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీనే ఈ మేరకు సూచించారని తెలిపారు. ఇదే విషయంపై ఇంతకుముందు అమిత్ షా పలు వ్యాఖ్యలు చేశారు. ఒకే



దేశం ఒకే ఎన్నికలు కొత్తగా వచ్చింది కాదని, గతంలో కూడా భారత్‌లో ఈ విధానాన్ని అనుసరించామని పేర్కొన్నారు. దేశంలో మూడు సార్లు జమిలి ఎన్నికలు నిర్వహించామని అన్నారు. 1952లో అన్ని ఎలక్షన్స్ ఒకేసారి జరిగాయని గుర్తు చేశారు. జమిలి ఎన్నికల వల్ల దేశానికి లాభమే తప్ప నష్టం వాటిల్లదని హోం మంత్రి చెప్పారు.

**జేపీసీకి జమిలి బిల్లు..**

జమిలి ఎన్నికల సవరణ బిల్లును లోక్ సభలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం ఈ సవరణ బిల్లుపై మంత్రి మాట్లాడుతూ.. సమాఖ్య స్ఫూర్తికి బమిలి బిల్లు విరుద్ధం కాదని స్పష్టం చేశారు. ఈ బిల్లును పరిశీలన, చర్చ కోసం ప్రభుత్వం జేపీసీకి పంపడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. సార్వత్రిక ఎన్నికలతోపాటు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకే సారి నిర్వహించాలని ప్రతిపాదించే బిల్లును మరింత క్షుణ్ణంగా సమీక్షించాలని పలువురు ఎంపీల సిఫార్స్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఆ తర్వాత ఈ బిల్లును జేపీసీకి పంపడానికి కేంద్ర మంత్రి అర్జున్ సింగ్ మేఘవాల్ ప్రతిపాదించారు. దీనిపై లోక్ సభలో విపక్షాలు డివిజన్ కోరాయి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం, 18.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## నీట్-2025 లో భారీ మార్పులు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:
ఎన్‌టీఏ 2025 పరీక్షల్లో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. ఎన్‌టీఏ 2025 నుంచి ఉన్నత విద్యా సంస్థలకు ప్రవేశ పరీక్షలు మాత్రమే నిర్వహిస్తుందని, ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షలు నిర్వహించదని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నుంచి నీట్-యూజీ పరీక్షను పెన్-పేపర్ విధానంలో నిర్వహించాలా లేదా ఆన్‌లైన్‌లో నిర్వహించాలా అనే అంశంపై ఆరోగ్య మంత్రిత్వ శాఖతో చర్చిస్తున్నామని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. భవిష్యత్‌లో కంప్యూటర్ అడాప్టివ్ టెస్ట్, టెక్ ఆధారిత ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం చూస్తోందని ఆయన అన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని కూడా 2025లో పూర్తిగా ప్రక్షాళన చేస్తామని చెప్పారు. కొత్తగా 10 పోస్టులు సృష్టిస్తామని తెలిపారు. "ఎన్‌టీఏ కేవలం ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంట్రన్ పరీక్షల నిర్వహణకే పరిమితం అవుతుంది. వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షలు నిర్వహించబోదు. కామన్ యూనివర్శిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ)-యూజీని ఏడాదికి ఒకసారి నిర్వహిస్తాం. జీరో ఎర్రర్ టెస్టింగ్ ఉందని నిర్ధరించడానికి ఎన్‌టీఏ పనితీరులో అనేక మార్పులు ఉంటాయి" అని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యానించారు.



## బన్నీ బెయిల్ రద్దు..?

మొదటిపేజీ తరువాయి

ఘటనలో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేయగా.. కోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌తో ఒక రోజు రాత్రి జైలులో ఉన్నంతరం అల్లు అర్జున్ విడుదలయ్యారు. అయితే అల్లు అర్జున్‌కు వచ్చిన మధ్యంతర బెయిల్‌పై పోలీసులు షాకింగ్ ట్విస్ట్ ఇవ్వబోతున్నట్లుగా తెలుస్తోంది. అల్లు అర్జున్‌కు హైకోర్టు జారీ చేసిన 4 వారాల మధ్యంతర బెయిల్‌ను రద్దు చేసేలా పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా టాక్ వినిపిస్తోంది. బెయిల్ రద్దు నిమిత్తం పోలీసులు నేరుగా సుప్రీం కోర్టును ఆశ్రయించబోతున్నట్లుగా సమాచారం.

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో అల్లు అర్జున్ తప్పేం లేదని, పోలీసులే ఫెయిల్ అయ్యారంటూ ఓ వాదన వినిపిస్తున్న నేపథ్యంలో.. అసలు సంధ్య థియేటర్ విజిట్‌కు వెళ్లేందుకు అల్లు అర్జున్ అండ్ టీమ్‌కు పోలీసులు అనుమతి ఇవ్వలేదనేలా ఓ రిపోర్ట్ సోమవారం బయటికి వచ్చిన నేపథ్యంలో.. ఇదే రిపోర్ట్‌తో ఇప్పుడు పోలీసులు సుప్రీం కోర్టును ఆశ్రయించి, అల్లు అర్జున్‌కి ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని కోరబోతున్నట్లుగా తెలుస్తోంది. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తెల్లవారితే పుష్ప2 సినిమా విడుదలవుతుందనగా.. డిసెంబర్ 4వ తేదీ రాత్రి హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ప్రీమియర్ షో వేయడం, ఆ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో దిల్‌సుఖ్ నగర్‌కు చెందిన రేవతి(35) మృతి చెందడం, ఆమె కుమారుడు శ్రీతేజ్ (13) అపస్మారక స్థితికి చేరుకొని చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. వీరితోపాటు తొక్కిసలాటలో మరికొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనకు థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యంతో పాటు.. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రీమియర్ షో వీక్షించడానికి హీరో అల్లు అర్జున్ రావడం కూడా కారణమని పోలీసులు భావించారు. ఈ మేరకు ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి శుక్రవారం అరెస్ట్ చేశారు. మధ్యంతర బెయిల్‌తో అల్లు అర్జున్ శనివారం ఉదయం విడుదలయ్యారు. జైలు నుండి విడుదలైన అల్లు అర్జున్‌ను పరామర్శించేందుకు టాలీవుడ్ ఇండస్ట్రీ మొత్తం ఆయన ఇంట్లో వాలిపోయింది.జైలు నుంచి విడుదలైన సందర్భంగా బన్నీ మీడియాతో మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని.. బాధిత కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిదన్నాడు. ఆ కుటుంబానికి మరోసారి నా క్షమాపణలతో పాటు సానుభూతి తెలుపుతున్నా. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను. నేను సినిమా చూసేందుకు వెళ్లినప్పుడు అనుకోకుండా ఈ ఘటన జరిగిందని.. ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదన్నాడు. అల్లు అర్జున్ మళ్లీ అరెస్ట్ అయ్యే అవకాశం ఉందని తెలియడంతో ఆయన అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఏ క్షణంలోనైనా కేటీఆర్ అరెస్ట్..?



మొదటిపేజీ తరువాయి

పంపించారు. ఆ లేఖను ఏసీబీ అధికారులకు అందజేయాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి లేఖను తెలంగాణ సిఎస్ శాంతి కుమారి ఏసీబీ అధికారులకు అందించారు.


ఏసీబీ అధికారులు తొలుత సాధారణ విచారణ చేపడతారు. విచారణలో వెల్లడయ్యే అంశాల ఆధారంగా ఆ తర్వాత కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలు పెడతారు. ఫార్ములా ఈ కారు రేసులో అధికారులు, అప్పటి మంత్రి కేటీఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నది ప్రధాన అభియోగం. దాంతో ప్రధాన కార్యదర్శి లేఖ ఆధారంగా ఏసీబీ అధికారులు తొలుత ఆర్ఈ నమోదు చేస్తారు. కారు రేసు నిర్వహణకు సంబంధించి అప్పుడు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, నిధులు విడుదలకు సంబంధించి జారీ అయిన ఉత్తర్వులు వంటి వాటిని పరిశీలిస్తారు. వీటిలో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని భావించినప్పుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతారు. దర్యాప్తులో భాగంగా ఈరేస్‌కు సంబంధం ఉన్న వారికి నోటీసులు ఇచ్చి విచారణ చేస్తారు. రేసు నిర్వహణకు అనుమతి లేకుండానే నిధుల విడుదల చేశారనే ఆరోపణపై ఏసీబీ ప్రధానంగా దృష్టి సారించనుంది.

హెచ్ఎండీఏ బోర్డు సభ్యులతో పాటు ఆర్థికశాఖ అనుమతి తీసుకోవాల్సి ఉండగా అలాంటి నిబంధనలు ఏవీ పాటించకుండానే సరాసరి ఫార్ములా సంస్థకు హడావుడిగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ఇందులో మరీ ముఖ్యంగా రూ.46 కోట్ల వరకూ విదేశీమారకం రూపంలో విదేశీ సంస్థకు చెల్లించారు. విదేశీ సంస్థలకు చెల్లింపులు జరిపేటప్పుడు ఆర్బీఐ అనుమతి తీసుకోవాలనే నిబంధన ఉన్నప్పటికీ, అవేవి పాటించకుండా ఓ ఫార్ములా ఏజెన్సీ సంస్థకు చెల్లింపుల వ్యవహారంలో ఈ నిబంధన ఉల్లంఘించారని తెలుస్తోంది. వీటన్నింటిపైనా దర్యాప్తు జరగనుంది.

**కేటీఆర్ పాత్రపై విచారణ**

దీంతో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న అప్పటి అధికారులతో పాటు మాజీ మంత్రి కేటీఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారా? లేదా అన్నదానిపై దర్యాప్తు జరపనుంది. దీనిలో భాగంగా ఈ వ్యవహారంతో సంబంధం ఉందని భావించిన వారందరినీ ఒక్కొక్కరిని పిలిచి విచారించి, వారి వాంగ్మూలం నమోదు చేస్తారు. అధికార దుర్వినియోగం జరిగిందని భావిస్తే దానికి సంబంధించిన ఆధారాలను ఏసీబీ సేకరిస్తుంది. అన్నింటికంటే ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా? అన్న అంశంపై ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా ఈ సంస్థకు చెల్లించిన రూ.55 కోట్ల లావాదేవీలు ఎలా జరిగాయి? అవి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయి? వంటి వాటన్నింటినీ ఏసీబీ తేల్చాల్సి ఉంటుంది.

## ఫిజిక్స్ టీచర్ టార్చర్...



మొదటిపేజీ తరువాయి

రెసిడెన్షియల్ స్కూల్లో చదివే ఏడో తరగతి విద్యార్థి హాస్టల్ గదిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో బాలుడి కుటుంబం పాఠశాల వద్ద నిరసనకు దిగింది. తమకు మంచి జీవితం లేకపోయినా సరే.. తమ పిల్లలైన గొప్పగా బతకాలన్న ఉద్దేశంతో చాలా మంది తల్లిదండ్రులు తాహతుకు మించి ఖర్చుపెట్టి.. పెద్ద పెద్ద స్కూళ్లు, హాస్టళ్లలో వేసి చదివిస్తుంటారు. కానీ.. కార్పొరేట్ స్కూళ్లు, విద్యాసంస్థల్లో పరిస్థితులతో తీవ్ర ఒత్తిడికి లోనై చాలా మంది పిల్లలు మనోవేదనకు లోనవుతుంటారు. బాగా చదవట్లేదనో.. హోంవర్క్ చేయలేదనో.. అల్లరి చేశాడనో.. ఆలస్యంగా వచ్చాడనో.. ఇలా ఏదో కారణంతో ఉపాధ్యాయులు కఠినమైన పనిష్మెంట్లు ఇస్తూ వేధింపులకు గురిచేస్తుంటారు. ఇతర విద్యార్థుల ముందు తమ పరువు పోయిందనో.. వాళ్లు పెట్టే వేధింపులు భరించలేకనో.. ఒత్తిడి తట్టుకోలేకనో పిల్లలు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు.

హైదరాబాద్‌లోని హయత్ నగర్‌లో కూడా అదే జరిగింది. నారాయణ రెసిడెన్షియల్ స్కూల్లో ఏడో తరగతి చదువుతున్న లోహితక్ష్య రెడ్డి (12) అనే విద్యార్థి సోమవారం రాత్రి హాస్టల్‌లో ఫ్యానుకు ఊరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వనపర్తి జిల్లాకు చెందిన లోహితక్ష్య రెడ్డి.. సోమవారం రాత్రి తండ్రితో ఐదున్నర సమయంలో ఫోన్‌లో మాట్లాడిన తర్వాత.. కాసేపటికే తన గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకున్నారు. ఆ సమయంలో ఎవరూ లేకపోవటంతో.. విద్యార్థిని ఎవరూ గమనించలేదు. ఆ తర్వాత గదికి వచ్చిన విద్యార్థులు లోహితక్ష్యను గుర్తించి.. ఉపాధ్యాయులకు చెప్పటంతో.. హుటాహుటిన ఆస్పత్రికి తరలించినా లాభం లేకుండా పోయింది. లోహితక్ష్య రెడ్డి మరణించినట్టు వైద్యులు నిర్ధారించటంతో.. పాఠశాల సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా.. హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్నారు. అయితే.. తమ కుమారుడి మరణానికి పాఠశాల యాజమాన్యమే కారణమని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఫిజిక్స్ ఉపాధ్యాయుడు తరచూ లోహితక్ష్యను వేధించేవాడని.. క్లాస్ రూమ్‌లో లీడర్‌ను పెట్టి కొట్టించేవాడని తండ్రి వివరించారు. ఇదే విషయాన్ని లోహితక్ష్య తనకు చెప్తే ఉపాధ్యాయున్ని మందలించానని తండ్రి చెప్పాడు.

ఈ బ్రాంచ్ బాగోలేదని.. వేరే బ్రాంచ్‌కు వెళ్తానంటే.. యాజమాన్యాన్ని అడిగామని.. కానీ వాళ్ల నుంచి ఎలాంటి స్పందనా లేదని తెలిపారు. రెండు మూడు రోజుల క్రితమే నాకు ఇక్కడ ఉండాలనిపించట్లేదు నాన్న అంటే తానే ఆదివారం రోజు వచ్చి చూసి వెళ్లానని అంతలోనే ఇలా జరిగిందంటూ ఆ తండ్రి కన్నీరుమున్నీరవుతున్నారు. తన కుమారుడు ఎప్పుడో రాత్రి చనిపోతే.. పోలీసులు చెప్పేవరకు తమకు విషయం తెలియదని.. ఇప్పటికి కూడా కారణమేంటన్నది స్కూల్ యాజమాన్యం చెప్పట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కొడుకులాంటి పిల్లలు మరెవ్వరూ ఇలా ప్రాణాలు వదలకుండా ఉండాలంటే.. యాజమాన్యంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని తండ్రి డిమాండ్ చేస్తున్నాడు. ఈ ఘటన బయటికి తెలియటంతో.. మిగతా విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్తున్నారు.

## సచివాలయం పక్కనే అసెంబ్లీ కట్టాలి

మొదటిపేజీ తరువాయి



మంగళవారం శాసనసభ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ లాబీల్లో రాజగోపాల్ రెడ్డి మీడియాతో చిట్ చాట్‌లో మాట్లాడారు. నా మంత్రి పదవి అధిష్టానం చేతుల్లో ఉందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గ విస్తరణ అంశం సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానం నేతలు చూసుకుంటున్నారని, తాను కూడా మంత్రి పదవి ఆశిస్తున్నానన్నారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్నటువంటి అసెంబ్లీ భవనం చాలా ఓల్డ్ ది అని.. సచివాలయం కొత్తది అని తెలిపారు. సచివాలయం, అసెంబ్లీ పక్కపక్కన ఉంటే పరిపాలనకు చాలా సులభంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రానికి కొత్త అసెంబ్లీ భవనం అవసరమని, సచివాలయం పక్కన ఎన్టీఆర్ గార్డెన్‌లో కొత్త అసెంబ్లీ భవన నిర్మాణం జరిగితే వ్యూ చూడటానికి బావుంటుందన్నారు. ఇందుకోసం అవసరమైతే ఎఫ్‌టీఎల్ పరిధిని కుదించవచ్చని అభిప్రాయపడ్డారు. సచివాలయం, అసెంబ్లీ, అమర వీరుల స్థూపం, హుస్సేన్ సాగర్ ఒడ్డున చూడచక్కగా ఉంటాయన్నారు. సచివాలయం, అసెంబ్లీ పక్కపక్కన ఉంటే పాలనాపరంగా బావుంటుందని వ్యాఖ్యానించారు. గోదావరి జలాలతో జంట నగరాల్లోని కుంటలను, చెరువులను నింపొచ్చని.. ప్రభుత్వం దీనిపై పరిశీలన చేయాలన్నారు. ప్రస్తుతం ఆయన చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయనే చెప్పాలి. దీనిపై ఎన్టీఆర్ అభిమానులు ఏవిధంగా స్పందిస్తారో చూడాలి మరీ.

## మరో రెండ్రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు

- సాధారణం కంటే 4 డిగ్రీలు తక్కువగా నమోదు
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో మరో రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు.. సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ శీతల గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ పడతాయని ప్రకటించింది. అల్పపీడన ప్రభావం నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉందని.. సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ. ఎత్తు వరకు విస్తరించిందన్నారు. ఈ అల్పపీడనం రాగల 2 రోజుల్లో మరింత బలపడి పశ్చిమ వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

## లోన్‌యాప్ వేధింపులకు యువకుడు బలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఎవరైనా ఏదైనా ఓ నెల అవసరాలకు డబ్బు రొటేషన్ కానప్పుడు స్నేహితుల దగ్గరో లేదంటే తెలిసిన వారి వద్దనో నగదును బదులు, అప్పు కింద తీసుకుంటారు. ఎవరూ సహాయం చేయనప్పుడు నేరుగా క్షణాల్లో డబ్బును అకౌంట్లోకి ట్రాన్స్‌ఫర్ చేసే లోన్‌యాప్‌లను సంప్రదించి లోన్ తీసుకుంటారు. అయితే ఆ లోన్‌యాప్ వడ్డీలు కట్టలేక కొందరు ప్రాణాలు తీసుకున్నారు. ఇప్పుడు అలాంటి ఘటనే మరొకటి వెలుగు చూసింది.

లోన్‌యాప్ నిర్వాహకుల ఒత్తిడి కారణంగా ఓ అమాయక యువకుడు బలైన ఉదంతమిది. వారి వేధింపులకు మద్ది గంగాధర్ (30) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మెదక్ జిల్లా రామయంపేట మండలంలోని కాట్రియల గ్రామంలో జరిగింది. గంగాధర్ మిషన్ భగీరథలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. లోన్‌యాప్‌లో తన అవసరాల నిమిత్తం పలు దఫాలుగా సుమారు రూ. 3 లక్షల వరకు అప్పు చేశాడు. అవి తీర్చకపోవడంతో లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు ఎక్కువయ్యాయి. దీనిపై తీవ్ర మనస్తాపం చెందిన యువకుడు మూడు రోజుల క్రితం పొలంలో ఉపయెగించే పురుగుల మందు తాగాడు. చికిత్స నిమిత్తం సమీపంలోని ఎల్లారెడ్డి పేట ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి కాస్తా విషమించడంతో మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈరోజు తనువు చాలించాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.



## సమగ్ర సర్వేలో మంత్రి కోమటిరెడ్డి కుటుంబం

- ఎన్యుమరేటర్‌కు కుటుంబ వివరాల అందజేత
- 98 శాతం పూర్తయిన సర్వే

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే చివరి దశకు చేరింది. మంగళవారం నాడు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సబితమ్మ దంపతులు సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్నారు. తమ కుటుంబ వివరాలను నమోదు చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వేలో పాల్గొని ఎన్యూమరేటర్ అధికారులకు కుటుంబ వివరాలు తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహదపడాలన్న సమున్నత ఆశయంతో ప్రభుత్వం ఈ సర్వేను చేపడుతోంది, 98 శాతం పూర్తి అయినా ఈ సర్వే దేశానికి ఆదర్శంగా నిలవనుంది.

## సంధ్య థియేటర్ లైసెన్స్ .. ఎందుకు రద్దు చేయొద్దు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈనెల 4న రాత్రి పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల జరిగిన ఘటనపై లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో తెలపాలంటూ నోటీసులు జారీ చేశారు. దీనిపై పది రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. థియేటర్‌కు ఇరువైపులా రెస్టారెంట్‌లు ఉన్నాయని, నటులొస్తే భద్రత కల్పించలేమని చిక్కడపల్లి పోలీసులు ముందుగానే హెచ్చరించినట్టు ఓ రిపోర్టు సామాజిక మాధ్యమాల్లో ఇప్పటికే వైరల్ అయింది. సంధ్య 70ఎంఎం, 35ఎంఎం రెండు థియేటర్లు ఒకేచోట ఉండగా, వీటిలో దాదాపు 2,520 సీటింగ్ కెపాసిటీ ఉంది. మహిళలు థియేటర్‌లోకి వెళ్లేందుకు ప్రత్యేకంగా ఎంట్రీ, డిస్‌ప్లే బోర్డులు ఎక్కడా ఏర్పాటు చేయలేదు. ప్రేక్షకులు థియేటర్‌లోకి వెళ్లేందుకు ఒకటే మార్గం ఉంది. ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్‌కు వచ్చే విధంగా ప్రోత్సహిస్తోన్న యాజమాన్యం .. రద్దీని నియంత్రించేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వచ్చిన సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందడం, బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటనను పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఈ కేసులో ఇప్పటికే అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన పోలీసులు.. తాజాగా సంధ్య థియేటర్ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు ఇచ్చారు.



# పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ను వెంటనే తొలగించాలి

- రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం సోమవారం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ లో ఆక్రమలకు గురి అవుతున్న చెరువులపై, అక్రమ గోదాములు,బహుళ అంతస్తుల నిర్మాణాలను అనుమతులేని కట్టడాలపై చర్యలు తీసుకోలేని అసమర్ధ కమిషనర్ గారిని వెంటనే సస్పెండ్ చేయాలని సోమవారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్,అజ్మీర హరి సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నిత్యవసరాలు, దుప్పట్లు పంపిణీ

- ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావిజేందర్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్ , విశాలభారతి:**

నిరుపేద ప్రజలకు సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు అన్నారు. పెద్దఅంబర్పేట్ పరిధి లక్ష్మారెడ్డిపాలెంలోని చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం నిరుపేదలకు నిరుపేదలకు నిత్యవసరాలు, దుప్పట్లు పంపిణీ కార్యక్రమానికి ఆమె కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావిజేందర్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజల దుస్థితిని చూసి సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం నిజంగా హర్షణీయమన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు సహాయం చేయడానికి ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ చైర్మన్ మల్కన్న




చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు, వారు మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాంతినగర్ మరియు సంతోష్ నగర్ ప్రాంతాలకు చెందిన 150 మంది వృద్ధులు, వికలాంగులకు మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావిజేందర్ రెడ్డి నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ చైర్మన్ మల్కన్న మాట్లాడుతూ.. నిరుపేదలకు తోచిన రీతిన సాయమందించడంలోనే ఆత్మ సంతృప్తి కలుగుతుందని, ఎంత సంపాదించామన్న దానికంటే ఎందరికి సాయం చేశామన్నదే ముఖ్యమన్నారు. ఇప్పటికే తమ ఫౌండేషన్ ద్వారా వృద్ధులకు, వికలాంగులకు ప్రతీ నెలా నిత్యావసరాలు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, స్టడీ మెటీరియల్ పంపిణీ, అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని మల్కన్న తెలిపారు. ప్రస్తుతం పెద్ద అంబర్పేట్ పరిసర ప్రాంతాలలో నిర్వహిస్తున్న తమ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు, మున్ముందు మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్లాప్ రాష్ట్ర అధ్యక్షులు రమేశ్, కాలనీ ప్రెసిడెంట్ సామేల్, ప్రాజెక్టు కోఆర్డినేటర్స్ రమేశ్, పూజ, తదితరులు పాల్గొన్నారు



# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి

- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన పీర్జాదిగూడ బీఆర్ఎస్ నాయకులు, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.

**మేడిపల్లి,విశాలభారతి:**

అరాచక, దుర్మార్గ, ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నలుపు రంగు కండువాలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చెయ్యని తప్పునకు,కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు,తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం జైల్లో పెట్టిందని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,మహిళాఅధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభుత్,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, ఆంజనేయులు, గడీల జగన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి.యాసారం శ్రీనివాస్, బుల్లెట్ శంకర్, పింగళి జోగిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రమేష్, బత్తుల కిరణ్, శ్రీరాములు, సరస్వతి, పల్లవి, ఇందిరా, లవణ్య, కళ్యాణి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు..

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు

- మొబైల్ యాప్ సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి
- ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండలాల ప్రత్యేక అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను సర్వేయర్లు ఇంటింటికి తిరిగి సక్రమంగా మొబైల్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని



అన్నారు ఈ నెలాఖరులోగా వందకు వంద శాతం సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 76749 61606 కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ పరిధిలోని వార్డ్ అధికారిని, గ్రామాలలో ఉండేవారు పంచాయితీ కార్యదర్శిని సంప్రదించి సందేహాలు నివృత్తి తీసుకోవచ్చని అన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.
- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించి, వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు వాహనదారులను హెచ్చరించారు. రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనాలపై అధిక శబ్దంతో వాహనదారులను ఇబ్బంది పెడుతున్న,వారిని నిరోధించి వారిపై తక్షణ చర్యలకు ఉపక్రమించారు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు. బుల్లెట్ బైక్ సైలెన్సర్ మార్చి జాతీయ రహదారిపై వాహన దారులను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా, ధ్వని కాలుష్యం చేస్తూ ప్రమాదకరంగా బైక్ నడుపుతూ ఇతర వాహనదారులను ఇబ్బందికి గురిచేస్తున్న, వాహనదారులను, కొత్తపేట



ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రెండు బుల్లెట్ బైకులను ట్రాఫిక్ సిబ్బంది పట్టుకొని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు, జరిమానాలు విధించడంతో పాటు,అక్కడికక్కడే మెకానిక్ సాయంతో మార్పిడి చేసిన సైలెన్స్ ర్ లను స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు సిఐ నాగరాజు, యస్ ఐ రవి కుమార్,పోలీసులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాలు కోని మోసపోవద్దూ..

- బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజలకు మేయర్ అజయ్ యాదవ్ విజ్ఞప్తి
- రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సర్వే
- హద్దులు దాటితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరిక

**మేడిపల్లి,విశాలభారతి:**

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 63/26 నుండి 63/38 లలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని భవిష్యత్తులో ప్రజా అవసరాలకు అనుగుణంగా ఉపయోగించే ఉద్దేశం ఉంది. కాబట్టి ఇట్టి స్థలంలో ఎవ్వరూ కూడా క్రయవిక్రయాలు చేయవద్దని మనవి చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 63/26 నుండి 63/38 లలో బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ అజయ్ యాదవ్, కమీషనర్ జీ.రామలింగం, మేడిపల్లి తహసీల్దారు హసీనా లతో కలిసి పర్యటించారు.అనంతరం మేడిపల్లి తహసీల్దారు, మేయర్ తోటకూర అజయ్ యాదవ్ లు మాట్లాడుతూ ప్రభుత్వ భూమి కొంతమంది స్వార్ధపరుల కారణంగా రోజు రోజుకు కుంచించుకు పోతుందని ఇలా అయితే భవిష్యత్తులో బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజలకు అవసరాలకు భూమి లేకుండా పోతుందని దానిని దృష్టిలో ఉంచుకుని ఎవ్వరూ కూడా దళాలరుల మాటలు నమ్మి ప్రభుత్వ భూమిలో ఏలాంటి కొనుగోళ్ళు చేయవద్దని తెలిపారు.అదే విధంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు ఈ రోజు పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించామని భవిష్యత్తులో ఎవరైనా నిర్మాణాలు చేపడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# చలో రాజ్ భవన్ విజయవంతం చేయండి

- కాంగ్రెస్ పార్టీ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి

**పెద్ద అంబర్పేట్, విశాల భారతి:**

నేడు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. ఈ ప్రదర్శనలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఏఐసీసీ ఇంచార్జ్,మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొంటారని తెలిపారు. అమెరికాలో గౌతమ్ ఆధాని పై వచ్చిన ఆర్థిక అవకతవకలు దేశ వ్యాపార, ఆర్థిక రంగాలలో పరువును దెబ్బతీశాయి. ఆధాని పై ఆర్థిక అవకతవకలు, నేరారోపణలు, అవినీతి, మోసం, మని లాండరింగ్, మార్కెట్ మనిపులేషన్ లాంటి అంశాలలో ఆయనపై ఆరోపణలు దేశ ప్రతిష్టను దెబ్బతీశాయి. అలాగే మణిపూర్ లో వరసగా జరిగిన అల్లర్లు, విద్వంసాలపై మోడీ ఇప్పటి వరకు అక్కడకు వెల్లకపోవడంలాంటి అంశాలపై



ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం నాడు చలో రాజ్ భవన్ కి పిలుపునివ్వడం జరిగింది. ఈ అంశాలపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రదర్శనకు భారీగా కాంగ్రెస్ పార్టీ సంబంధించి పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల సభ్యులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# ఉద్యమకారులకు అండగా ఉంటా

**తుర్కయంజాల్, విశాలభారతి:**


ఉద్యమకారులకు అండగా ఉంటానని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డా.గుమ్మడి వెన్నల హామీ ఇచ్చినట్లు టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి తెలిపారు. మంగళవారం రోజున వెన్నెలను యాదిరెడ్డి కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యమకారులకు న్యాయం జరిగే విధంగా చూడాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కృష్ణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ చైర్మన్ గా పాదురి శంకర్ రెడ్డి

**శాలిగౌరారం, విశాలభారతి:**

మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా పాదూరి శంకర్ రెడ్డిని నియమిస్తూ ఎపిసి సెక్రటరీ రఘునందన్ రావు మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి చైర్మన్గా పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా నరిగే నరసింహా, డైరెక్టర్లుగా ఐలయ్య, సోమయ్య ,అంజమ్మ, రాజుల శ్రీనివాస్ దేవరకొండ జయరాజు ,లక్ష్మీనరసింహారెడ్డి, షేక్ లతీఫ్ ,బోడ దానయ్య పడాల రమేష్ ,తాందూరి సత్తయ్య ,రమేష్, జ్యోజి రెడ్డి లతో పాటు ,శాలి



గౌరారం పి ఎసి ఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నకిరేకల్ ,శాలిగౌరారం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ తో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలిగా నియమించారు.

### మనోజ్ దొంగ..అతని ఫిర్యాదులో నిజం లేదు

విశాలభారతి, హైదరాబాద్: మంచు మోహన్ బాబు కుటుంబంలో తలెత్తిన గొడవ రోజుకో మలుపు తీసుకుంటోంది. మొన్నటిదాకా మోహన్ బాబు, విష్ణు, మనోజ్.. పరస్పరం ఫిర్యాదులు చేసుకోగా.. తాజాగా మోహన్ బాబు భార్య నిర్మలా దేవి సంచలన ఆరోపణలు చేశారు. పహాడి షరీఫ్ పోలీసులకు ఆమె రాసిన లేఖలో షాకింగ్ విషయాలను ప్రస్తావించారు. దీంతో ప్రస్తుతం ఈ లేఖ టాలీవుడ్‌లో సంచలనం సృష్టిస్తోంది. ఆ రోజు విష్ణు ఎవరితోనూ ఎలాంటి గొడవ చేయలేదని ఆ లేఖలో పేర్కొన్నారు.మంచు నిర్మల మోహన్ బాబు పోలీసులకు ఇచ్చిన స్టేట్‌మెంట్.. ఆమె మాటల్లోనే... 'పహాడి షరీఫ్ పోలీస్ గారికి, నమస్కరించి వ్రాయునది ఏమనగా.. నేను అనగా, మంచు నిర్మలా మోహన్ బాబు, W/o.మంచు మోహన్ బాబు, వయసు: 64 సం||లు, నివాసం: జల్పల్లిలోని మంచుటౌన్లో ఉంటున్నాను.. డిసెంబరు 14వ తేదీన నా పుట్టినరోజు సందర్భంగా నా పెద్ద కుమారుడు అయిన విష్ణు మంచు జల్పల్లి ఇంటికి వచ్చి కేకు తీసుకొచ్చి సెలబ్రేట్ చేశాడు. దీనికి నా చిన్న కుమారుడైన మనోజ్.. ఇంటికి వచ్చిన విష్ణు ఫుటేజ్ బయట పెట్టి, దాన్ని విష్ణు గొడవ చేసినట్టు లేనిపోని అభాండాలు వేసి పోలీస్ కంప్లయింట్ ఇచ్చినట్టు తెలిసింది.'..నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే, నా పుట్టినరోజు సందర్భంగా విష్ణు కేక్ తీసుకుని ఇంటికి వచ్చాడు. అలాగే తన రూములో ఉన్న సామాన్లు తీసుకున్నాడు. ఉన్న కొద్దిసేపు నాతోటి ఉండి కేక్ కట్ చేయించి సెలబ్రేట్ చేశాడు.





## సంచార యాచాక కులాలకు న్యాయం చేయాలి

- ఎస్సీ రిజర్వేషన్ 25 కి పెంచి,వర్గీకరణలో సంచార కులాలకు 10 శాతం కేటాయించాలి

**శాలిగౌరారం, విశాలభారతి:** రాష్ట్రంలో ఎస్సీ లలో అన్ని రంగాల్లో వెనక బడిన సంచార యాచక కులాలకు న్యాయం చేయాలని,తెలంగాణ సంచార యాచక కులాల రాష్ట్ర నాయకులు పర్వతం ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.మంగళ వారం శాలిగౌరారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ 78 ఏండ్ల స్వాతంత్ర్య కాలంలో సంచార యాచక కులాలైన బేడ బుడిగ జంగం, హోలీయ దాసరి, సింధు,డక్కలి తదితర కులాలు బ్రతుకు దెరువు కోసం వివిధ ప్రాంతాలు తిరుగుతూ కాలం వెళ్ళ దీస్తున్నారని, గతంలో పాలించిన ప్రభుత్వాలు ఎవరు కూడా మమ్మల్ని పట్టించుకోలేదని, కొన్ని జిల్లా ల్లో యాచక కులాలకు కుల సర్టిఫికెట్ లు ఇవ్వడం లేదని ఆంజనేయులు అన్నారు. కార్యక్రమంలో బేడ బుడిగ జంగం నాయకులు కడమంచి వెంకటయ్య,వానరాశి నారాయణ,కడమంచి సాలయ్య,కడమంచి అంజయ్య,వానరాశి వెంకన్న,వానరాశి యాదగిరి, సింధు కులం నాయకులు పరుశరాములు,డక్కలి కులం నాయకులు వెంకన్న,సిరిగిరి వెంకటయ్య,వేముల యాదగిరి,కడమంచి సంజీవ్, తూర్పాటి రమేష్, పర్వతం బిక్షం, వేముల శ్రీను, మోతె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై పాయం అసెంబ్లీలో ప్రసంగం

**మణుగూరు, విశాలభారతి:**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళ వారం అసెంబ్లీలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ప్రస్తావించారు. ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 30 వేల కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనం లేకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పినపాక నియోజకవర్గంలోని మణుగూరు ఏరియాలో మాత్రమే 2000 మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారు. వీరు పర్మినెంట్ కార్మికులకు సమానంగా శ్రమ చేస్తూనే కనీస వేతనం లేకుండా పని చేస్తున్నారని, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. కనీస వేతనం అమలు చేయడం కేవలం ఆర్థిక భద్రతే కాకుండా వారి పిల్లల విద్య, ఆరోగ్యం వంటి అంశాలకు కూడా కీలకమని వివరించారు. ఎమ్మెల్యే సభా అధ్యక్షుల ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ వేతనం అమలు చేయడం ద్వారా వారికి ఉద్యోగ భద్రత కూడా కల్పించాలని అన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికులు ముందస్తు అరెస్టు

**అడవిదేవులపల్లి, విశాలభారతి:**

చలో హైదరాబాద్ బయలుదేరిన గ్రామపంచాయతీ కార్మికులను అడ్డుకొని ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి. పిఆర్సి లో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలి. జీవో నెంబర్ 60లో పేర్కొన్న వేతనాలను కేటగిరీల వారీగా పంచాయతీ సిబ్బందికి నెలకు 15600 కారోబిల్, బిల్ కలెక్టర్లకు ఇతర స్కిల్డ్ వర్కర్లకు 19500 చెల్లించాలి. కారోబార్ బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలి.మల్టి పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే క్యాటగిరి లను యధావిధిగా కొనసాగించాలి. కార్మికులకు కల్పిస్తున్న కనీస హక్కులు కూడా తమకు లేవని వేతనాల విషయంలోనూ చిన్నచూపు ఎదురు అవుతుందని పంచాయతీ కార్మికులు వాపోతున్నారు. నాలుగు నెలల నుండి జీతాలు కూడా ఇవ్వడం లేదని కుటుంబాన్ని ఎలా పోషించాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అరెస్ట్ అయిన వారిలో పురం బాలకృష్ణ, కలకొండ సుశీల, మర్రి వేణు, జంగిలి శ్రీను, పసుపులేటి నాగరాజు, తమ్మెడ బోయిన మధుసూదన్, కలకొండ బంగారమ్మ, కోట విజయ, పోలేపల్లి మంగమ్మ, జొన్నలగడ్డ వెంకమ్మ, కోట్ర చిన్నసైదయ్య తదితరులు ఉన్నారు.

## బీఎస్పీ సోషల్ మీడియా ఇన్చార్జిగా జనగాం కేశవరావు నియామకం

**వాజేడు, విశాలభారతి:**

బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గం స్థాయి సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండ చరన్ మాట్లాడుతూ.. బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జిగా వాజేడు మండలం గణపురం గ్రామానికి చెందిన జనగాం కేశవరావు ని అధికారికంగా పార్టీ నియమించడం జరిగిందని తెలిపారు.



బహుజన జాతి అభివృద్ధి కోసం అనగారిన వర్గాల ప్రజలకు రాజకీయ అధికారం సాధన కోసం జరిగే ఉద్యమానికి కేశవరావు సోషల్ మీడియా ద్వారా చేసిన కృషి ఎంతో దోహద పడుతుందని అన్నారు. భవిష్యత్తులో అన్ని మండలాలకు సోషల్ మీడియా బాధ్యులను నియమిస్తామని తెలిపారు.

# కొండల్లో గిరిజనుల అరిగోస

- పోడు పంట చేతికి రాకముందే పంట చుట్టూ ట్రెంచ్
- గిరిజనులకు అండగా సిపిఎం
- గిరిజనులంత కలిసి ట్రెంచ్ పూడ్చి వేత

**మణుగూరు, విశాలభారతి:**



అడవిలో గిరిజనులు అరిగోస పడుతున్నారు.పోడు సాగు చేసి అరుగాలం కష్టించి పండించిన పత్తి, వరి చేలా చుట్టూ అటవీ అధికారులు ట్రెంచ్ కొట్టారు. దిక్కు తోచని స్థితి లో ఉన్న వారికి సి పి యం పార్టీ అండగా నిలబడింది. గతవారం గిరిజనులతో సిపిఎం పోరుబాట పట్టించారు. అశ్వాపురం మండల కేంద్రంలో బారి ర్యాలీ చేశారు. తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు.ఆ పార్టీ మాజీ యం. పి మిడియం బాబురావు ఆనాడు ఫారెస్ట్ అధికారులను హెచ్చరించారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు సర్వే పూర్తి అయిందని, పట్టాలకు జాప్యం జరుగుతుంది అని, సర్వే చేసిన భూములలో పంట సాగుచేసుకునే హక్కు గిరిజనులకు ఉందని అటవీ అధికారులు ట్రెంచ్ లు కొట్టవద్దని అన్నారు. వారం రోజుల గడువు ఇస్తామని అధికారులు ట్రెంచ్ పుడ్చకపోతే గిరిజనులే ట్రెంచ్ పూడ్చి తమ పంటలు తెచ్చుకుంటారని అన్నారు. అదే పద్దతి లో మంగళవారం సీపీయం ఆధ్వర్యంలో మనుబోతుల గూడెంలోని గిరిజనులు అందరు ఏకమై ట్రెంచ్ పూడ్చి వేశారు. సర్వే చేసిన పోడు పట్టాలకు వెంటనే ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మడివి రమేష్, మండేపూడి సాంబశివరావు, మోకాళ్ళ రమేష్, పవన్, పద్దం లక్ష్మయ్య, సీతమ్మ, చిన్నయ్య, ముస్కి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో ఉచిత వైద్య శిబిరం

**పాలకీడు విశాలభారతి:**

మండలంలోని డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో డిసెంబర్ 18 వ తేదీ బుధవారం నాడు బాలాజీ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్స్, మిర్యాలగూడ వారి పిల్లల డాక్టర్, కంటి డాక్టర్, పంటి డాక్టర్, స్త్రీల డాక్టర్, జనరల్ ఫీజేషియన్ డాక్తర్లచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసి ఉచితముగా మందులు ఇస్తారు. అవసరాన్ని బట్టి రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు కూడా చేయబడును. కావున సమీప గ్రామాల ప్రజలందరూ ఇట్టి సదావకాశమును వినియోగించుకోగలరని డెక్కన్ సిమెంట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్ ఎన్ .శ్రీనివాస రాజు, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ నాగ మల్లేశ్వర రావ్ పత్రికాముఖంగా ప్రజలందరికీ తెలియజేశారు.



## స్వామినాథమ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**హైదరాబాద్, విశాలభారతి:**

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్. విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో 11వ బి. స్వామినాథమ్ క్రికెట్ టోర్నమెంట్ ను కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని చేతుల మీదుగా గగన్ మహల్ మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మారం జగదీష్ మాట్లాడుతూ 11వ క్రీడాత్సవం నిర్వహిస్తున్న హైదరాబాద్ జిల్లాకు, ప్రత్యేకంగా ముజీబ్ కి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గవర్నమెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. రామిరెడ్డి, లెక్చరర్ విద్యాసాగర్, కేంద్ర సంఘ అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, సభ్యులు కొండల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బొల్లిగిద్ద శంకర్, సిటీ అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ, నాలుగో తరగతి కేంద్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.






## వ్యవసాయ కార్మికులకు రూ.12వేల పథకాన్ని వెంటనే ప్రారంభించాలి

- ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

**సూర్యాపేట, విశాల భారతి**

ఎన్నికల సందర్భంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ధర్మ బిక్షం భవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం( బి కే ఎం యు అనుబంధం) జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశానికి హాజరై మాట్లాడుతూ.. సమాజంలో ఆర్థికంగా సామాజికంగా అట్టడుగున ఉన్న వ్యవసాయ కార్మికులకు సరైన సహకారం ప్రభుత్వ నుంచి అందాల్సి ఉందని, దారిద్రరేఖకు దిగువన జీవిస్తున్న వారు అనేకమంది వ్యవసాయ కార్మిక కుటుంబాలకు చెందిన వారేనని తెలిపారు. నేటికీ ఇండ్లు లేక సరైన వైద్యం లేక వారి పిల్లలకు సరైన విద్య అందక అవస్థలుపడుతున్న వారు గ్రామీణ ప్రాంతాల్లో అసంఖ్యాకంగా ఉన్నారని, 50 ఏళ్లు దాటిన వ్యవసాయ కార్మికులకు నెలకు 5,000 రూపాయలు పెన్షన్ అందించాలని, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయల వేతనం ఇవ్వాలని, అందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో వ్యవసాయ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ఇళ్ల స్థలము లేని వ్యవసాయ కార్మికులకు స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు 6 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి 12 వేల రూపాయలు రెండు దఫాలుగా అందిస్తామని ప్రకటించారని, అలా కాకుండా ఒకే దఫాలో చెల్లించాలని ఆయన ప్రత్యేకంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేమిడాల రాజు అధ్యక్షత వహించగా జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, గౌరవాధ్యక్షుడు ఎం.డి ఎక్బాల్, స్టాలిన్, జడ వెంకన్న పాల్గొన్నారు.



## లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

- బిఆర్ఎస్

**ఆమనగల్లు, విశాల భారతి :**

లగచర్ల రైతుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని పలు మాజీ ప్రజా ప్రతినిధులు అన్నారు. మంగళవారం అమనగల్లు, కడ్తాల్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో లగచర్ల ఘటనకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు బేడీలు వేసి జైళ్ళలో నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. రైతుల కుటుంబాలను హింసించడం దారుణమని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మాదకద్రవ్యాలను ప్రమోట్ చేయొద్దు

విశాలభారతి, నేషనల్ బ్యూరో :సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లకు కీలక హెచ్చరిక జారీ చేసింది. మాదకద్రవ్యాల వినియోగాన్ని, ముఖ్యంగా ప్రధాన పాత్రలు, ఇతర నటీనటుల ద్వారా తగిన డిస్‌క్లెయిమర్ లేదా వార్నింగ్ లేకుండా ప్రసారం చేయడాన్ని మంత్రిత్వ శాఖ సీరియస్‌గా తీసుకుంది. మాదకద్రవ్యాల వినియోగాన్ని ప్రమోట్ చేయడం లేదా గ్లామరైజ్ చేసే కంటెంట్ స్ట్రీమింగ్ పట్ల అవసరమైన జాగ్రత్తలు ఉండాలని వారిని కోరింది. కొన్ని ఓటీటీ కంటెంట్ పరోక్షంగా మాదకద్రవ్యాల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ రకమైన ప్రచారం వీక్షకులను, ముఖ్యంగా యువతను ప్రభావితం చేస్తోంది. దీన్ని నియంత్రించేందుకు ఓటీటీ కంటెంట్ రూపొందించడంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు మాదకద్రవ్యాల వినియోగాన్ని గ్లామరైజ్ చేయడం లేదా దాన్ని ఫ్యాషన్ ధోరణిలో చూపించేలా చిత్రీకరించడం మానుకోవాలి. ఎలాంటి మాదకద్రవ్యాల వినియోగం అయినా వాటి హానికరమైన పరిణామాలను కూడా చెప్పాలని మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీనికోసం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా మాదకద్రవ్యాల వినియోగం ఉన్న కంటెంట్‌లో ప్రజారోగ్య సూచనలను పొందుపరచాలి. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాలలో భాగంగా మాదకద్రవ్యాల ప్రతికూల ప్రభావాల గురించి కంటెంట్‌ను రూపొందించడం, ప్రచారం చేసేందుకు ప్రయత్నించాలని వెల్లడించింది. ఈ ఆదేశాలను పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

GENERAL NEWS



# కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- టిఎస్ జేఏ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి
- ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం
- తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు

సూర్యాపేట, విశాలభారతి

కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులతో కలిసి దేశ రాజధాని "ఢిల్లీ" కేంద్రంలో గల జంతర్మంతర్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఎన్నోసంవత్సరాలుగా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టు కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి కుటుంబానికి ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని కోరారు.అదేవిధంగా ప్రతి జర్నలిస్టు కుటుంబానికి బీమా సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టుకు రైల్వే పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలోని అన్ని రాష్ట్రాల మీడియా ప్రతినిధులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పలు రాష్ట్రాల వివిధ సంఘాల నాయకులతో కలిసి చేపట్టిన ఈ నిరసన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము,రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలుకల చిరంజీవి,కోదాడ నియోజకవర్గ కార్యదర్శి మాలోతు కోటి,మోతే మండల అధ్యక్షుడు ఏర్పుల సాయి కృష్ణ, మోతే మండల కోశాధికారి గురుజాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయ కేంద్రం కోసం తాత్కాలిక బిల్డింగ్ పరిశీలన

- సూర్యాపేట ఆర్. డి. ఓ. కార్యాలయాన్ని, సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, విశాలభారతి



ధరణి పెండింగ్ ధరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట ఆర్.డి.ఓ. కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ కార్యాలయంలోని ఎలక్షన్ సెల్ ని పరిశీలించి సిబ్బంది కి ఫారం 6,7,8 లపై పలు సూచనలు చేశారు. అలాగే రికార్డ్ గదిని పరిశీలించారు.సిబ్బంది అందరు సమయ పాలన పాటించాలని,ధరణి పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. తదుపరి కేంద్రీయ విద్యాలయ కేంద్రం సూర్యాపేట లో ఏర్పాటు చేయుట కొరకు తాత్కాలిక బిల్డింగ్ ని ఎస్ వి డిగ్రీ కళాశాల నందు జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సఖి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం ద్వారా ఇప్పటి వరకు ఎన్ని గృహహింస కి గురైన మహిళలకి సంబందించిన కేస్ లు నమోదు అయినాయి, ఎంత మందికి న్యాయ సలహాలు అందించారో సిబ్బంది ద్వారా తెలుసుకొని రిజిస్టర్ ని పరిశీలించారు. హెల్ప్ లైన్ నెంబర్ 181ద్వారా ఇప్పటి వరకు 1062 కాల్స్ రాగా 197 కేస్ లు నమోదు చేయటం జరిగిందని,148 కేస్ లు పరిష్కరించామని మిగిలిన 49 కేసులు వివిధ దశలలో విచారణ చేయటం జరుగుతుందని తెలిపారు. అలాగే సఖి కేంద్రం ద్వారా 1288 కేస్ లు నమోదు అవ్వగా 981 కేసులు పరిష్కరించటం జరిగిందని 307 కేసు లు వివిధ దశలలో విచారణలో ఉన్నాయని తెలిపారు.సఖి కేంద్రానికి వివిధ కారణాలతో వచ్చే మహిళలకి స్కిల్ సెంటర్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వేణు మాధవ్ , ఎస్ వి కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేష్ లు , సఖి కేంద్రం పరిపాలన అధికారి శైలజ, కేస్ వర్కర్ సుజాత, పారామెడికల్ సిబ్బంది మానస, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేటలో అట్టహాసంగా సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

- క్రీడా పోటీలు ప్రారంభించిన జిల్లా జి రామచంద్రరావు

సూర్యాపేట, విశాలభారతి

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పేటలో అట్టహాసంగా సీఎం కప్2024 క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జిల్లా యువజన క్రీడల అధికారి జి రామచంద్రరావు. సీఎం కప్ క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా స్థాయిలో 16 నుండి 21 వరకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని డివైఎస్ఓ తెలిపారు. కబడ్డీ, బాస్కెట్బాల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో, బ్యాట్మెంటన్ ఎస్ వి డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. కబడ్డీ పోటీలకు బాయ్స్ అండ్ గర్ల్స్ 56 టీములు, బాస్కెట్బాల్, షటిల్ కొరకు 102 మంది క్రీడాకారులు. మొత్తం 675 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని డివైఎస్ఓ జి.రామచంద్ర తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ అజీమ్ బాబా, పిఈటి అధ్యక్షులు మల్లేష్, సెక్రటరీ శ్రీనివాస్ ,టీజీపీఈటి అధ్యక్షులు రామ్మోహన చారి, సెక్రటరీ సీతారామరెడ్డి, భాస్కెట్ బాల్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ ఎస్.కె ఫారుక్, అసిస్టెంట్ ఎస్జిఎఫ్ సెక్రటరీ క్రీడాకారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్టార్ హాస్పిటల్ విప్లవాత్మక విజయం

- 54 ఏళ్ల రోగికి ఒకే సమయంలో విజయవంతంగా కాలేయం, కిడ్నీ మార్పిడి
- మల్టీ-ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అనేది సంక్లిష్టమైన శస్త్రచికిత్సా
- అత్యవసర పరిస్థితిలో అనుకూలమైన దాత అవయవాలు లభ్యమవడం అదృష్టం
- ఆరోగ్య సంరక్షణను అందించడంలో ఆసుపత్రి అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది
- స్టార్ లివర్ ఇన్‌స్టిట్యూట్‌లోని డైరెక్టర్ & లీడ్ సర్జన్ డాక్టర్. మెట్టు శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, విశాలభారతి:



హైదరాబాద్ లోని స్టార్ హాస్పిటల్స్ ఒక విప్లవాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. కాలేయం మరియు కిడ్నీ వైఫల్యం, అధిక రక్తపోటు, మధుమేహం, హెపటైటిస్ బి ఇన్ఫెక్షన్ వంటి అనేకమైన తీవ్ర అనారోగ్య సమస్యలతో 8సం" బాధపడుతున్న ఒంగోలుకి చెందిన 54 సంవత్సరాల రామారావు ఒకే సమయంలో కాలేయం మరియు కిడ్నీ మార్పిడిని విజయవంతంగా నిర్వహించింది. ఈ సంక్లిష్టమైన మరియు అత్యంత సమస్యాత్మక చికిత్సా విధానం ఆసుపత్రి యొక్క అసాధారణ వైద్య నైపుణ్యం మరియు అత్యాధునిక సౌకర్యాలకు నిదర్శనంగా నిలుస్తుంది.

ఈ రోగికి హెపటైటిస్ బి కారణంగా కాలేయ సిర్రోసిస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది మరియు అతని పరిస్థితి కాలక్రమేణా క్షీణించింది, శరీరంలో నీటి నిలుపుదల (ఆసిటెస్) మరియు కిడ్నీ వైఫల్యం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసింది. అతను తీవ్ర ఇన్ఫెక్షన్, తక్కువ రక్తపోటు, హెపాటిక్ కోమా మరియు కాలేయం మరియు కిడ్నీ వైఫల్యం కారణంగా రక్తంలో విషపదార్థాలు పేరుకుపోవడంతో స్టార్ హాస్పిటల్స్ హెపటాలజీ మరియు కాలేయ మార్పిడి విభాగంలో చేర్పబడ్డాడు. అటువంటి పరిస్థితిలో, రోగిని ICUలో జాగ్రత్తగా స్థిరీకరించి తక్షణమే ఒకే సమయంలో కాలేయం మరియు మూత్రపిండాల మార్పిడి చేయకపోతే ఆ వ్యక్తి పరిస్థితి మనుగడకు 10% కంటే తక్కువ అవకాశాలు ఉంటాయి. అటువంటి అత్యవసర పరిస్థితిలో అనుకూలమైన దాత అవయవాలు లభ్యమవడం భారతదేశంలో చాలా కష్టం, అందులో ఇక్కడ కెడవరిక్ అవయవ దానం ఇంకా అరుదు.

**వైద్య నిపుణులు వారి అనుభవాలు**

స్టార్ లివర్ ఇన్‌స్టిట్యూట్‌లోని డైరెక్టర్ & లీడ్ సర్జన్ డాక్టర్. మెట్టు శ్రీనివాస్ రెడ్డి ఈ కేసు యొక్క క్లిష్టతను నొక్కి చెప్పారు అయన మాట్లాడుతూ "మల్టీఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అనేది సంక్లిష్టమైన శస్త్రచికిత్సా ప్రక్రియ. ఇద్దరు కుటుంబ దాతలను ఉపయోగించి తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న రోగిలో విజయవంతంగా నిర్వహించాలంటే, ప్రపంచవ్యాప్తంగా చాలా తక్కువ కేంద్రాలు మాత్రమే కలిగి ఉన్న సాంకేతిక నైపుణ్యం మరియు లాజిస్టిక్ కోఆర్డినేషన్ అవసరం. సంక్లిష్ట శస్త్రచికిత్సలో హెపటాలజీ, కాలేయ మార్పిడి, నెఫ్రాలజీ, కిడ్నీ మార్పిడి, అనస్థీషియా, క్రిటికల్ కేర్, పల్మోనాలజీ మరియు నర్సింగ్ సిబ్బందికి చెందిన 50 మంది సభ్యులతో కూడిన ఇంటర్ డిసిప్లినరీ బృందం, ఆపరేటింగ్ థియేటర్ మరియు ఇంటెన్సివ్ కేర్‌లో సజావుగా పనిచేసి రోగి విజయం సాధించడానికి కృషి చేసింది. అటువంటి కేసులు నైపుణ్యం కలిగిన బృందం మరియు అధునాతన సౌకర్యాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతున్నాయని" అన్నారు.హెపటాలజీ & ట్రాన్స్‌ప్లాంట్ హెపటాలజీకి క్లినికల్ లీడ్ కన్సల్టెంట్ డాక్టర్ గోలమారి శ్రీనివాస రెడ్డి, రోగికి చికిత్స అందించటంలో వున్న సంక్లిష్టతలను వివరించారు: "ఇన్‌ఫెక్షన్‌తో సంక్లిష్టంగా ఉన్నప్పుడు తీవ్రమైన కాలేయ సిర్రోసిస్ మరియు కిడ్నీ వైఫల్యం తక్షణమే చికిత్స చేయకపోతే ప్రాణాంతక కలయిక కావచ్చు. అటువంటి రోగులకు ప్రత్యేక కాలేయ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో అవయవ పనితీరుకు మద్దతు ఇవ్వడం, ఇన్ఫెక్షన్ చికిత్స మరియు కోలుకోవడం కోసం జాగ్రత్తగా చూసుకోవడం అవసరం. ఈ కేసు హెపటైటిస్ బి ఇన్ఫెక్షన్ కోసం స్క్రీనింగ్ మరియు టీకా యొక్క ప్రాముఖ్యతను కూడా ప్రధానంగా తెలియజేస్తుంది, ఇది ఈ రోగిలో మొత్తం వ్యాధి ప్రక్రియను ప్రారంభించింది.స్టార్ హాస్పిటల్స్‌లో నెఫ్రాలజీ & రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్ కిడ్నీ మార్పిడి యొక్క ఆవశ్యకతను తెలియపరిచారు: "రోగి యొక్క ప్రస్తుత కొమొర్బిడిటీలను బట్టి, మిగిలిన మూత్రపిండాల పనితీరు గణనీయంగా క్షీణించింది. మూత్రపిండ మార్పిడి లేకుండా, రోగికి ప్రత్యామ్నాయంగా ప్రతి రోజు డయాలసిస్ అవసరమవుతుంది, కాలేయ మార్పిడి తర్వాత కూడా. స్థిరమైన రికవరీ మరియు మెరుగైన జీవన నాణ్యతను నిర్ధారించడానికి ఒకే సమయంలో మార్పిడి చాలా ముఖ్యం.

స్టార్ లివర్ ఇన్‌స్టిట్యూట్ యొక్క చీఫ్ మెంటర్ డాక్టర్ రవీంద్రనాథ్ ఈ సదుపాయం యొక్క సామర్థ్యాలు మరియు నైపుణ్యం గురించి ఇలా అన్నారు: "స్టార్ హాస్పిటల్స్‌లో, సమగ్రమైన ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థను అందిస్తున్నందుకు మేము గర్విస్తున్నాము. ఈ అత్యంత క్లిష్టమైన బహుళ అవయవ మార్పిడి యొక్క విజయం మా వైద్య బృందం యొక్క అసమానమైన నైపుణ్యాన్ని మరియు మేము అమలు చేస్తున్న అత్యాధునిక సాంకేతికతను తెలియజేస్తుంది. ఇది సంక్లిష్టమైన మరియు క్లిష్టమైన ఆరోగ్య సంరక్షణ అవసరాలకు స్టార్ హాస్పిటల్స్‌ను విశ్వసించే గమ్యస్థానంగా మార్చింది.

**హెల్త్‌కేర్‌లో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడం**

స్టార్ హాస్పిటల్స్ అటువంటి సంక్లిష్ట ప్రక్రియను నిర్వహించగల సామర్థ్యం అవయవ మార్పిడి రంగంలో దాని నాయకత్వాన్ని ప్రదర్శిస్తుంది. ఏకకాల కాలేయం మరియు మూత్రపిండాల మార్పిడి విధానం రోగులు తక్షణ ప్రాణాంతక పరిస్థితులను అధిగమించడమే కాకుండా డయాలసిస్‌పై ఆధారపడటం వంటి దీర్ఘకాలిక సమస్యలను కూడా నివారిస్తుంది. రోగి ఇప్పుడు మల్టీడిసిప్లినరీ బృందం సంరక్షణలో బాగా కోలుకుంటున్నాడు, సంపూర్ణ మరియు ప్రపంచస్థాయి ఆరోగ్య సంరక్షణను అందించడంలో ఆసుపత్రి అంకితభావాన్ని మరింత ప్రదర్శిస్తుంది.



# శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి సేవలు అభినందనీయం

సూర్యాపేట, విశాల భారతి

ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములతో పాటు ఇతర స్వాములకు శ్రీధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని జిల్లా ఆర్య వైశ్య సంఘం నాయకులు, కుడ కుడ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు మహంకాళి ప్రణీత్ తెలిపారు. మంగళవారం శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న అన్న ప్రసాద కార్యక్రమమునకు తన సొంత ఖర్చులతో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 రోజులపాటు కఠోర దీక్ష చేసిన స్వాములకు అన్న ప్రసాదం నిర్వహించే భాగ్యం కలగడం పూర్వజన్మ సుకృతం అన్నారు. అయ్యప్ప స్వామి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలన్నారు. ప్రతిరోజు సుమారు 500 మంది అయ్యప్ప భక్తులకు శ్రీధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించటం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మహంకాళి సోమయ్య నాగమ్మ రమ్య, అద్విత, ఆశ్రిత, అభయ్ రామ్, శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి నిర్వాహకులు ఎర్రంశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం, రాచకొండ శ్రీను, గొట్టిపర్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన రాజిరెడ్డికి సన్మానం

సైదాపూర్, విశాల భారతి

టీయూడబ్ల్యూజే (ఐజేయు) కరీంనగర్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన సారబుడ్ల రాజిరెడ్డిని సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో సైదాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బండారు గట్టయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల నివేశ స్థలాలు హెల్త్ కార్డులు జర్నలిస్టుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికల్లో గెలుపొందిన సారబుడ్ల రాజిరెడ్డికి స్వీట్లు తినిపించి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చాడ వెంకటరెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అనగోని తిరుపతి గౌడ్,ఉపాధ్యక్షులు నమిండ్ల రాజేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్, మొలుగూరి తిరుపతి,కోశాధికారి దోనికెన వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులు రాజబాబు గౌడ్, బొద్దుల తిరుపతి, అనపురం రమేష్, తలారి విష్ణు, సంఘాల వినయ్ కుమార్,రుద్రారపు సంతోష్,కొరిమి రాజ్ కుమార్,సొల్లు వైష్ణవ్,కాసరాజు శ్రీనివాస్,రఫీ మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం, 18.12.2024
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharathi.com


## లగచర్ల రైతులపై పెట్టిన
# అక్రమ కేసులు ఎత్తివేయాలి

మునుగోడు విశాలభారతి :లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైలులో పెట్టడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం బి ఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మందుల సత్యం అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ మందుల సత్యం మాట్లాడుతూ రైతులేనిది రాజ్యం లేదని రైతులకు బేడీలు వేసి జైళ్ళలో నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. రైతుల కుటుంబాలను హింసించడం దారుణమని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ ఈద శరత్ బాబు మారగోని అంజయ్య ఎడవెల్లి సురేష్ దోటి కర్ణాకర్ గజ్జల బాలరాజు బోయ లింగస్వామి నందిపాటి వెంకన్న అయితగోని విజయ్ వేంపల్ల సైదులు పందుల పాపయ్య జంగిలి సాంబయ్య వట్టి కోటి దొమ్మాటి శీను బండారు శ్రీను పందుల సురేష్ సుఖేందర్ సురేందర్ శ్రవణ్ శ్రీశైలం యాదగిరి తదితరులు పాల్గొన్నారు



## ఉచిత వైద్య శిబిరాలను
# సద్వినియోగం చేసుకోవాలి

**ఆమనగల్లు, విశాల భారతి :**

కడ్తాల్ మండల పరిధిలోని న్యామతాపూర్ గ్రామంలో కలాం ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, ఎవరెస్ట్ వారి ఆద్వర్యంలో యశోద హాస్పిటల్స్ మలక్ పేట్ వారి సహకారంతో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 225 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట నర్సింహా, కడ్తల్ మండల్ అధ్యక్షులు బిచ్య నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవి, భాను , గ్రామ నాయకులూ ఎండీ ఫరూఖ్, బుగ్గరంరెడ్డి, జానారెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీశైలం, మల్లేష్ ,మహేష్, కృష్ణ, జైరాముల నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిరసిస్తూ
# డాక్టర్.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పల విశాల భారతి**

లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైలులో పెట్టడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు దేవరుప్పుల మండలం,కామారెడ్డిగూడెం బస్టాప్ వద్ద ఉన్న డాక్టర్.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వినతి పత్రాన్ని సమర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని, నిరంకుశ పాలనను నిరసిస్తూ ప్రజలంతా



అన్నదాతలకు మద్దతు తెలుపాలని,కాంగ్రెస్ పార్టీ అమానవీయ,అణచివేత ధోరణిని నిరసిస్తూ ప్రజలు రైతులకు మద్దతు తెలుపాలని,రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి జైలులో నిర్బంధించిన రైతులను విడుదల చేసే వరకు పోరాటం చేయాలని,రైతు లేనిది రాజ్యం లేదని,రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# మేడిగడ్డ తాండలో ఇందిరమ్మ పథకం ఇండ్ల సర్వే

**ఆమనగల్లు, విశాల భారతి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు కృషిచేస్తున్నామని అమనగల్లు మండల ఎంపీడీఓ కుసుమ మాధురి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ ఇందిరమ్మ పథకం ఇండ్ల సర్వేలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. అనంతరం ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సర్వే నిర్వహిస్తు ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేసే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి వెంకటయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు విజయ్ రాథోడ్, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్ పాల్గొన్నారు.



# జాటోత్ దర్గ్య నాయక్ భౌతిక దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

- **దర్గ్యా నాయక్ భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్..**

**దేవరుప్పల విశాల భారతి**

దేవరుప్పల మండలం, ధర్మాపురం గ్రామం, జాటోత్ తండాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోత్ దర్గ్యా నాయక్(107) నిన్న రాత్రి మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరుప్పల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ జాకీర్ హుస్సేన్,మహ్మద్ షబ్బీర్, మాసంపెల్లి మహేందర్,చిలుకూరి నర్సయ్య,కొంగ అశోక్,పాము యాకయ్య,రెడ్డి రాజుల కిష్టయ్య, కారుపోతుల నరేష్,తోటకూరి రమేశ్, పత్తేపురపు శేఖర్, యజాటోత్ వీరన్న,జాటోత్ శ్రీను, జాటోత్ నవీన్,రామచంద్ర నాయక్,సురేష్,నరసింహ,రవి,అమల,అమాలి,లింగ,గోపాల్,రాంసింగ్, బికోజీ,నర్సిమన్,చత్రు,బద్రు,కరుణ,విమల,కాంతి,సునీత,సరిత,తదితరులున్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దర్గ్య నాయక్ పాత్ర అపారమైనది. రైతుల హక్కుల కోసం, వర్గ విపక్షాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరులలో ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. వారి ధైర్యం, త్యాగం, పట్టుదల నేటి తరానికి స్ఫూర్తి దాయకం. దర్గ్య నాయక్ గారు జీవించిన విధానాన్ని, తాను గడిపిన ప్రతి క్షణాన్ని ప్రజాసేవకు అంకితం చేశారు. ఆయన లాంటి వ్యక్తుల నుంచి స్ఫూర్తి పొందాలని, వారి ఆశయాలను కొనసాగించాలని మన మందరం కృతనిశ్చయంతో ముందుకు సాగాలన్నారు.

**దర్గ్యా నాయక్ భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన తమ్మినేని వీరభద్రం..**

దేవరుప్పుల మండలం, ధర్మాపురం గ్రామం, జాటోత్ తండాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోత్ దర్గ్యా నాయక్(107) నిన్న రాత్రి మరణించగా ఈ రోజు ఉదయం వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం.వారి వెంట సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేశ్,సిపిఐ(ఎం) నాయకులు,తదితరులున్నారు.



# సహకార సంస్థపై అసత్య ప్రచారాలు నమ్మొద్దు

- **రీజినల్ మేనేజర్ హరిప్రసాద్**

**భీమదేవరపల్లి విశాల భారతి**

సహకార సంస్థపై అసత్య ప్రచారాలు నమ్మొద్దని హన్మకొండ రీజనల్ సహకార మేనేజర్ హరిప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని ముల్కనూర్ సహకార బ్రాంచ్లో ఏజెంటుతో ముఖ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార బ్యాంకు సెబీతో జరిగిన చర్చల పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లోబడి మార్చి 2023 వరకు మెచ్యూరిటీ పొందిన ఖాతాదారులు సి ఆర్ సి ఎస్ ద్వారా అప్లై చేసుకున్న వారికి బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ అవుతుందన్నారు. సహకార గూర్చి దుష్ప్రచారం చేస్తున్న వారు కోర్టు నిబంధనలు పాటించాలని అన్నారు కోర్టుకు వెళ్లే వ్యక్తులు కూడా ఫోటోలు ద్వారా అప్లై చేసుకోవచ్చు అని అన్నారు స్టార్ మల్టీపర్పస్ పేరు మీద మాత్రమే డిపాజిట్లు సేకరిస్తున్నామని వీటిపై అనవసరపు ప్రాంతం అవసరం లేదన్నారు ఖాతాదారులకు సహకార సొసైటీ సిస్టం ద్వారా జనరేటివ్ రసీదులు అందిస్తున్నామని తెలిపారు చివరి డిపాజిట్ దారుడు వరకు తమ కంపెనీ బాధ్యత వహిస్తుందని పేర్కొన్నారు ఈ సమావేశంలో జిఎం హరి ప్రసాద్ ములకనూరు మేనేజర్ కుమార్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# మండల అధికారులతో సమీక్ష సమావేశం

**వేల్పూర్, విశాల భారతి**

వేల్పూర్ మండల ఉన్నత అధికారులతో తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ శాఖల అధికారులతో ఆయా శాఖల పనితీరుపై సమీక్ష చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అలసత్వం చేయకుండా పనులు చేయాలని అదికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును ఎంపీడీవోను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ శాఖలో జరుగుతున్న పనితీరుపై డిప్యూటీ ఎమ్మార్వో మధును అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వివిధ శాఖల ఏ ఈ లతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకిషన్, డిప్యూటీ ఎమ్మార్వో మధు, ఏపీవో సాయిలు, వివిధ శాఖల ఏఈలు, ఎంఈఓ, ఏపీవో ఏపీఎం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత

**భీమదేవరపల్లి విశాల భారతి**

మండలంలోని ముల్కనూర్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసుల సంయుక్త దాడులలో మంగళవారం రూ.76,300ల విలువజేసే అంబర్, జర్ధ, గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు. ముల్కనూర్ లోని కిరాణా షాపులలో దాడులు నిర్వహించి అంబర్, జర్ధ, గుట్కా ప్యాకె ట్లను, పాన్ మసాలా, పొగాకు జర్దా కలిపి అమ్ముతున్న రన్న పక్కాసమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. పట్టుబడ్డ వారి వివరాలు తెలిపిన ఎస్సై సాయిబాబు. బీవీడి కిరాణం యాజమాని బళ్ళు రమేష్ ఇంట్లో రు.42,800 విలువ గల గుట్కా పట్టుకున్నారు. తిరుమల కిరణం యాజమాని శనిగరపు వేణు కిరాణా షాపులో రు.33,590 విలువ గల గుట్కాలు, విమల్, టొబాకో పోలీ సులు పట్టుకున్నారు. ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ధ, గుట్కా ప్యాకెట్లను అక్రమంగా కిరాణంలో నిల్వఉంచి ప్రజలకు ఆముతున్న ఇద్దరి వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అంబర్ జార్థ, గుట్కా లను నిషేధించి నందున వాటిని ఎవరు కూడా రవాణా చేయడం గాని, నిల్వ ఉంచడం గాని, ప్రజలకు అమ్మడం గాని చేయరాదని పేర్కొన్నారు. అలా చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు ఎస్ఐ హెచ్చరించారు.



# ఘనంగా సంత మల్లన్న జాతర

**వేల్పూర్ విశాల భారతి**

వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలో సంత మల్లన్న జాతర మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మొక్కులను తీర్చుకున్నారు. మొదటగా సంత మల్లన్న ఉత్సవ విగ్రహాలకు గంగాజలాభిషేకం చేసి రెండవ రోజు రథోత్సవాలు, నిర్వహించి మూడోరోజు జాతర, నాలుగవ రోజైన సోమవారం భక్తులు గుట్టపైకి వెళ్లి సంత మల్లనకు నైవేద్యాలు సమర్పించారు. ఇట్టి జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జాతరలో పిల్లలు పెద్దలు ఎంత ఉత్సాహవంతంగా గడిపారు. ఇట్టి కార్యక్రమాలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏట నిర్వహిస్తారు.



# సాయినగర్ లో డా. సుధాకర్ వర్ధంతి వేడుకలు

**భీమదేవరపల్లి విశాల భారతి**

మండలంలోని సాయినగర్ గ్రామము వద్ద డా.అప్పని సుధాకర్ 25 వ వర్ధంతి వేడుకలను గ్రామస్థులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుధాకర్ మెమోరియల్ హిస్పిటల్ వైద్యుడు డా.తిప్పని సుధాకర్ హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడు తూ...వైద్య రంగంలో ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అప్పని ఉమపతి, కోరెల్లి, చంద్రారెడ్డి,లాబ్ వెంకన్న,చంద్రశేఖర్ గుప్తా, మహేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.



## గ్రాఫిక్స్ కీలకం

ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న 'ది రాజా సాబ్' షూటింగ్ మోడ్ లో ఉంది. మూడేళ్ళకు పైగా చిత్రీకరణ జరుగుతున్నప్పటికీ, ఈ సినిమా షూటింగ్ ఇంకా పూర్తి కాలేదు. నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ సినిమా స్థాయికి తగ్గట్టు భారీగా, ఓపిగ్గా సినిమాను నిర్మిస్తున్నాడు. అతడు చెప్పిన సమాచారం ప్రకారం.. ఈ సినిమాకు విజువల్ ఎఫెక్ట్‌లు ఎక్కువగా వాడాల్సిన అవసరం ఉంది. చిత్రంలో ప్రభాస్ రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించబోతున్నాడు. అతని ముఖానికి విభిన్నమైన లుక్ ను తీసుకొచ్చేందుకు అదనపు విజువల్ ఎఫెక్ట్స్ అవసరం. దీనికి తోడు సినిమాలో హారర్ ఎలిమెంట్స్ కోసం కూడా భారీగా గ్రాఫిక్స్ అవసరం. దర్శకుడు మారుతి తన రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు దూరంగా తెరకెక్కిస్తున్న మూవీ ఇది. అతడి సినిమాల్లో ఈ స్థాయిలో గ్రాఫిక్ వర్క్ ఇంతవరకు కనిపించలేదు. హారర్-కామెడీ జానర్ మారుతికి కొత్త కాదు కానీ, ప్రభాస్ లాంటి పాన్ ఇండియా స్టార్ తో పనిచేయడం కచ్చితంగా కొత్త. అందుకే సినిమా స్కేల్ పెరిగింది. దానికి తగ్గట్టే మారుతి పనిచేయాల్సి వస్తోంది. ఇది అతనికి ఒక సవాలుగా మారింది.



## అఖిల్-చైతూ-శ్రీలీల

కొత్త సంవత్సరం శ్రీలీలకి ప్రకాశవంతంగా కనిపిస్తోంది. ఆమె ఇప్పటికే 2 కొత్త చిత్రాలకు సంతకం చేసింది, వచ్చే ఏడాది ప్రారంభంలో వాటి రెగ్యులర్ షూటింగ్స్ మొదలవుతాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ రెండు చిత్రాల్లో అక్కినేని సోదరులు హీరోలు. "విరూపాక్ష" ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో నాగ చైతన్య చేయబోయే కొత్త చిత్రంలో శ్రీలీలను హీరోయిన్ గా తీసుకున్నారు. ఆమె ఇప్పటికే ఈ సినిమాకు సంతకం చేసింది. "తండేల్" థియేటర్లలోకి వచ్చిన తర్వాత ఈ కొత్త సినిమా స్టార్ట్ అవుతుంది. తాజా సమాచారం ప్రకారం, శ్రీలీల, అఖిల్ తో కూడా కలిసి పని చేయబోతోంది. "ఏజెంట్" ఫ్లాప్ తర్వాత, అఖిల్ అక్కినేని తన తదుపరి చిత్రం కోసం చాలా గ్యాప్ తీసుకున్నాడు. గతంలో 'వినరో భాగ్యము విష్ణు కథ' చిత్రానికి దర్శకత్వం వహించిన మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాడు. ఇందులో హీరోయిన్ గా శ్రీలీలను అనుకుంటున్నారు. ఇదే కనుక జరిగితే.. ఒకే ఏడాదిలో అన్నదమ్ముల సినిమాల్లో నటించిన హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంటుంది శ్రీలీల.

## శ్రుతి స్థానంలో మృణాల్

అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న డెకాయిట్ సినిమా నుంచి శృతిహాసన్ తప్పుకున్న సంగతి తెలిసిందే. ఆమె స్థానంలో మృణాల్ ఠాకూర్ ను తీసుకున్నారు. మంగళవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా డెకాయిట్ నుంచి మృణాల్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. యాక్షన్ యాంగిల్ లో సాగే ఈ లవ్ డ్రామాలోకి మృణాల్ ను సాదరంగా ఆహ్వానిస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశాడు హీరో అడివి శేష్. ఈ ప్రాజెక్ట్‌లో ఆమె చేరికను తెలియజేస్తూ 2 పోస్టర్లు విడుదల చేశారు. తనకు ద్రోహం చేసిన మాజీ ప్రియురాలిపై ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటాడు హీరో. అతి కష్టమ్మీద ఆమెను ట్రాప్ చేస్తాడు. ఆమె కోసం భయంకరమైన ప్లాన్ వేస్తాడు. ఇలా ప్రేమ-పగ-ప్రతీకారం కోణంలో.. డిఫరెంట్ కాన్సెప్ట్ తో ఈ సినిమా సాగుతుంది. తెలుగులో సీతారామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న మృణాల్.. డెకాయిట్ తో నెక్స్ట్ లెవెల్ కు వెళ్తుందని అంటున్నాడు శేష్. సినిమాటోగ్రాఫర్ షనీల్ డియో, దర్శకుడిగా మారి తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ఇతడితో కలిసి అడివి శేష్ కథ-స్క్రీన్ ప్లే అందించాడు. అన్నపూర్ణ స్టుడియోస్ సమర్పణలో సుప్రియ నిర్మాతగా తెరకెక్కుతోంది డెకాయిట్.







## లైలా వచ్చేస్తోంది

చకచకా సినిమాలు చేస్తున్న విశ్వక్ సేన్, మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. అదే 'లైలా'. ఇందులో అతడు లేడీ గెటప్ లో కనిపించబోతున్నాడు. ఫిబ్రవరి 14న సినిమాను విడుదల చేయబోతున్నట్టు ప్రకటించాడు. ఈ ఏడాది 'గామి', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి', 'మెకానిక్ రాకీ' సినిమాలతో థియేటర్లలోకి వచ్చాడు విశ్వక్. 'గామి' సినిమా మల్టీప్లెక్స్ మూవీ అనిపించుకోగా.. మిగతా రెండు సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. కొత్త ఏడాదిని 'లైలా' సినిమాతో మొదలుపెట్టబోతున్నాడు. ఈ సినిమాపై సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నాడు విశ్వక్ సేన్. జనవరి 1న వచ్చే ఫస్ట్ లుక్ తో సినిమాపై హైప్ పెరుగుతుందని భావిస్తున్నాడు. నిజానికి ఓ సినిమాకు హైప్ ఎలా ఇవ్వాలో విశ్వక్ సేన్ కు బాగా తెలుసు. సరిగ్గా విడుదలకు కొన్ని రోజుల ముందు అందర్నీ తనవైపు తిప్పుకుంటాడు. సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తాడు. 'లైలా'కు కూడా కచ్చితంగా అదే పనిచేస్తాడు విశ్వక్. ఎటొచ్చి కంటెంట్ క్లిక్ అవ్వాలి. అది బాగాలేకపోతే ఎవ్వరూ ఏం చేయలేరు. గత 2 సినిమాల్లో మిస్సయింది అదే.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.